


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 04 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 319 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాకినాడ లోక్‌సభ బరిలో పవన్ కళ్యాణ్

- పార్లమెంట్‌కు వెళతారని చర్చ
- ఎపి రాజకీయాల్లో చర్చగా మారిన విషయం



మిగతా 2వ పేజిలో..

## బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

- పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య
- పార్టీలో అవమానాఆలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి
- త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం



జనగామ,ఫిబ్రవరి3అక్షరం న్యూస్)

బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్‌ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో అవమానాలను భరిస్తున్నానని, ఇక తట్టుకోలేక బటయకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజానామా లేఖ పంపిస్తా. నాకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా మాదిగ సామాజికవర్గ అస్తిత్వం మీద దెబ్బపడింది. నా సామాజిక వర్గానికి క్షమాపణలు చెబుతున్నా. ఆరు నెలలుగా ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నాను. అధిష్టానం మాట్లాడుతుందని.. స్పందిస్తుందని ఎదురుచూశా.

మిగతా 2వ పేజిలో..

## భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

- స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోడీ
- అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని
- దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత
- అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి





న్యూఢిల్లీ,ఫిబ్రవరి3అక్షరం న్యూస్)

రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్ర తతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసిం చారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురిపించారు.

మిగతా 2వ పేజిలో..

## బతికే ఉన్నానంటూ పూనమ్ వీడియో విడుదల

- సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కోసం అలా చేశా
- పూనమ్ తీరును ఎండగడుతున్న నెటిజన్లు

లక్నో,ఫిబ్రవరి3(అక్షరం న్యూస్)

తాను బతికే ఉన్నానంటూ బాలీవుడ్ నటి పూనమ్ పాండే ఇన్‌స్టాలో వీడియో షేర్ చేశారు. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదకరంగా మారుతుందని.. దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించారు. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుంటున్నా. నేను ఎక్కడికి వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోలేదు. కానీ, అది వేలాది మంది మహిళల ప్రాణాలు బలిగొంది. ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాదు. దీనిని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సిన్ లేదా ముందస్తుగా గుర్తించడం అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే మార్గాలు ఉన్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం' అని ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన పలువురు నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ విమర్శిస్తున్నారు. 2011 వన్డే ప్రపంచకప్ టోర్నీ సందర్భంగా చేసిన ఓ ప్రకటనతో పూనమ్ చాలా పాపులర్ అయ్యారు. ఆమె వైవాహిక జీవితం కూడా వివాదాస్పద మైంది. భర్త శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ అప్పట్లో పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. మోడల్‌గా కెరీర్ ఆరంభించిన పూనమ్ 2013లో 'నషా'తో బాలీవుడ్‌లో తెరంగ్రేటం చేశారు. పలు హిందీ సినిమాల్లో నటించిన ఆమె.. ప్రముఖ నటి కంగనా రనౌత్ హోస్ట్‌గా వ్యవహరించిన లాకప్ తొలి సీజన్‌లో పాల్గొన్నారు. పూనమ్ మరణం గురించి శుక్రవారం ఉదయం ఆమె ఇన్‌స్టా ఖాతాలో వ్యక్తిగత సిబ్బంది పోస్ట్ చేయడంతో ఈ వార్త ఇండస్ట్రీని షాక్‌కు గురి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె వీడియో రిలీజ్ చేసింది. అయితే పూనమ్ ఎంచుకున్న తీరును నెటిజన్లు తప్పు పడుతున్నారు. దీనికి ఇంత డ్రామాలు అవసరమా అని ఏకి పారేస్తున్నారు.

## తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

- తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
- దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
- భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

భద్రాచలం,ఫిబ్రవరి3(అక్షరం న్యూస్)బ్యూరో)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత

మిగతా 2వ పేజిలో..

## ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ ఏదీ

- తాసిల్దార్ రమణయ్య హత్య దారుణం
- రాష్ట్రంలో వైసిపి అక్రమాలకు బలవుతున్న ఉద్యోగులు
- ఉద్యోగులకు టిడిపి అండగా ఉంటుందన్న లోకేశ్
- హత్యను తీవ్రంగా ఖండించిన అచ్చన్నాయుడు



అమరావతి,ఫిబ్రవరి3అక్షరం న్యూస్)(బ్యూరో)

అమరావతి: వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకు వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన అమరావతి లో మీడియాతో మాట్లాడుతూ ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని ఆరోపించారు. అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగుల అడ్డు తొలగించుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. ఉద్యోగులారా ఆత్మహత్యలొద్దని.. ఆత్మస్థైర్యంతో ఉండాలని, నరహంతక వైసీపీ పాలనను అంతమొందిద్దాం రావాలంటూ లోకేష్ పిలుపిచ్చారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. విశాఖ జిల్లాలో వైసీపీ భూ అక్రమాలకు సహకరించలేదని వైసీపీ నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యను అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేశారని.. జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తెలిపోయిందన్నారు. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బి.పూజిత ఆత్మహత్యకు కారణం.. వైసీపీ నేతలు

మిగతా 2వ పేజిలో..

## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**ఉత్సవాలసా అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

కరీంనగర్,ఫిబ్రవరి 3అక్షరం న్యూస్)(బ్యూరో)

కరీంనగర్ పట్టణం టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి



సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని వెల్లడించారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం

మిగతా 2వ పేజిలో..

# భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

**మొదటిపేజీ తరువాయి..**

ఆయనతో మాట్లాడి, ఆయ నుంచి పాఠాలు నేర్చుకోవడానికి తనకు లెక్కలేనన్ని అవకాశాలు లభించడం ఎల్లప్పుడు గొప్ప అదృష్టంగా భావిస్తానని మోదీ చెప్పారు. అద్వానీకి ముందు ఇటీవలే కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించారు. బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. ఇకపోతే ఎల్‌కే అద్వానీ బీజేపీకి అత్యధికకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగారు. ఇక అటల్ బిహారీ వాజ్‌పేయి సారధ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002-04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలవడంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్‌ను వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటనతో బిజెపి శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరిసాయి.

# ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ ఏదీ

**మొదటిపేజీ తరువాయి..**

ఎరువులు ఎత్తికెళ్లిపోవడమేనని, బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని వైసీపీ నాయకులే బలిగొన్నారన్నారు. విజయనగరం జిల్లా, రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్‌పై పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృష్ణని మాయచేసి వైసీపీ నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారన్నారు. ఉన్నతాధికారులు సిమెంటు లెక్కలు చెప్పమంటూ ఒత్తిళ్లు తెచ్చారు. అయితే దిక్కున్నచోట చెప్పుకోమని వైసీపీ నేతలు బెదిరించడంతో రామకృష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారన్నారు. ఇది వైసీపీ నేతలు చేసిన హత్య కాదా అని లోకేష్ ప్రశ్నించారు. ఇదిలావుంటే సీఎం జగన్‌కు తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. విశాఖ జిల్లాలో తహసీల్దార్ రమణయ్య హత్య దుర్మార్గమని అన్నారు. మండల మేజిస్ట్రేట్‌ను ఇంటికి వెళ్లి హత్య చేశారంటే రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదన్నారు. వైకాపా వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం అమలవుతోందని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదు ప్రాణాలకూ రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇంతటి నేరాలు జరుగుతుంటే రాష్ట్ర హోంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. హోంమంత్రి ఎవరో వైకాపా ఎమ్మెల్యేల్లో సగం మందికి తెలియదన్నారు. తహసీల్దార్ రమణయ్య హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని కఠినంగా శిక్షించాలని అచ్చెన్న డిమాండ్ చేశారు. రమణయ్య హత్యను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. హత్యకు కారకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తహసీల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగిపై దాడులకు సంబంధించి దోషులపై చర్యలు తీసుకోవడానికి కఠినమైన చట్టం తీసుకురావాలన్నారు. తహసీల్దార్ దారుణ హత్యకు నిరసనగా ఇవాళ 26 జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

**మొదటిపేజీ తరువాయి..**

కానీ, ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినా... 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానం చేసినా... విధేయుడిగా ఉన్నానన్నారు. ముఖ్య నేతలు ప్రజలతీర్పు అంగీకరించకపోవడం కలిచి వేసిందని, క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ కరువైందన్నారు. స్థానిక, రాష్ట్ర నాయకత్వం లోపంతో కార్యకర్తలు, నాయకులు కష్టాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయే పరిస్థితి ఈరోజుకీ లేదన్నారు. మాదిగ అస్థిత్వంపై దెబ్బ కొట్టేలా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని తాటికొండ రాజయ్య ఆరోపించారు.ఇక మున్ముందు బీఆర్ఎస్‌కు మరింత గడ్డుకాలం తప్పదు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తా. నా అనుచరులు, సామాజిక వర్గ నేతలతో మరోసారి మట్లాడాలి' అని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. కాగా తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

# వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి 21 నాటి శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ. 5 లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాకుంటే
# రేవంత్ ఎక్కడ?

**మొదటిపేజీ తరువాయి..**

సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలోనూ అబద్దాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్దాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు



లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. ఈ నెల నుంచే రూ.4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. కానీ మన్యాన్ని విష జ్వరాల నుంచి కాపాడింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అంతకుముందు హరీష్ రావు భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు.

# మహబూబ్‌నగర్ ..నా అడ్డా

**మాజీ ఎంపి జితేందర్ రెడ్డి**

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి3అక్షరం న్యూస్)

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీలో ఎంపీ టికెట్ కోసం ఆశావాహులు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంపీ టికెట్ తమకే అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయంటూ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్‌కు సంబంధించి బీజేపీ నేత,మాజీ ఎంపి జితేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. 'మహబూబ్‌నగర్ గడ్డ.. జితేందర్ రెడ్డి అడ్డా. మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ నాదే. నాకు ఢిల్లీ పెద్దల ఆశీర్వాదముంది. టికెట్ కోసం ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చు. డీకే అరుణకు టికెట్ ఇస్తే.. ఆమెకు సహరించే విషయంపై అప్పుడు ఆలోచిస్తాను' అని చెప్పుకొచ్చారు. పార్టీ బలోపేతం కోసం తాను ఏం చేశానో పార్టీ పెద్దలకు తెలుసన్నారు. తన పనితనం ఆధారంగానే మహబూబ్‌నగర్ టికెట్ వస్తుందని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఎంపీగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేశానన్నారు. 'నా కుమారుడి ఇన్కం టాక్స్ వేరు. నా ఇన్కం టాక్స్ వేరే. నా కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని.. నాకు ఎంపీ టికెట్ ఇవ్వకూడదని ఏమీలేదు' అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై గతంలో సీబీఐ విచారణ కోరిన సీఎం రేవంత్ ఇప్పుడు ఎందుకు విచారణ కోరటం లేదని ప్రశ్నించారు. మోదీ చరిష్మా ముందు కాంగ్రెస్ నిలబడలేదని.. తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలుస్తామని జితేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కాకినాడ లోక్‌సభ బరిలో పవన్ కళ్యాణ్

- పార్లమెంట్‌కు వెళతారని చర్చ
- ఎపి రాజకీయాల్లో చర్చగా మారిన విషయం

కాకినాడ,ఫిబ్రవరి 3అక్షరం న్యూస్)

ఎపిలో రాజకీయ సమీకరణాలపై ఊహాగానాలు రోజుకోవార్త ప్రచారం సాగుతోంది. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు పొలిటికల్ సర్కిల్‌లో తెగ వైరల్ అవుతోంది. ఆయన ఎంపీగా పోటీ చేయబోతున్నారని పుకార్లు షికారు చేస్తున్నాయి. కాకినాడ స్థానం నుంచి పవన్ కల్యాణ్ లోక్‌సబ బరిలో ఉంటారని అంటున్నారు. అంతే కాదు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే పొత్తుల్లో భాగంగా బీజేపీ ఆయనకు మంత్రి పదవి కూడా ఆఫర్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి బరిలో నిలవాలని టీడీపీ, జనసేన ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాయి. రెండు పార్టీల అధినేతల ఇప్పటి వరకు పలు మార్లు సమావేశాలు కూడా అయ్యారు. అయితే సీట్ల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. దీనిపై క్లారిటీ వస్తే ఒకే వేదికపై ఈ విషయాన్ని ప్రకటించబోతున్నారు. ఈ ప్రక్రియ సాగుతున్న టైంలో పవన్ పోటీపై కూడా కేడర్‌లో చాలా ఊహాగానాలు ఉన్నాయి. మిగతా నాయకుల సంగతి పక్కన పెడితే.. పవన్ కల్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే వార్త అందర్నీ తెగ ఉత్కంఠకు గురిచేస్తోంది. ఈ క్రమంలో చాలా నియోజకవర్గాలు తెరపైకి వచ్చాయి. పిఠాపురం అని ఒకసారి, తిరుపతి అని మరోసారి గాజువాక, భీమవరం అని ఇలా రకరకాల ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. ఇవేవి కాదని ఆయన ఇప్పుడు ఎంపీగా వెళ్లబోతున్నారనే వార్త ఇప్పుడు తాజాగా ట్రెండ్ అవుతోంది. టీడీపీ, జనసేన పొత్తు కుదుర్చుకున్నప్పటి నుంచి పవర్ షేరింగ్ ఉండాలంటూ పవన్ ఫ్యాన్స్ పట్టుబడుతున్నారు. ఆయనకు మద్దతు ఇచ్చే నేతలు కూడా కొందరరు ఇదే విషయంపై మాట్లాడుతున్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే రేపు ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎలా అనే చర్చ కూడా నడుస్తోంది.

బీజేపీతో పవన్‌కు మంచి సంబంధాలే ఉన్నాయి. పొత్తులో ఉన్నామంటూ బీజేపీ నేతలు పదే పదే చెబుతున్నారు. అందులో భాగంగానే ఆయన్ని గెలిపించే బాధ్యతను జనసేన, టీడీపీ తీసుకుంటే.. తర్వాత కేంద్రంలో మంత్రి పదవి ఇచ్చే బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని అంటున్నారు. ఇంకా దీనిపై మూడు పార్టీలో ఎవరూ స్పందించడం లేదు. ఈ ప్రచారానికి బలం చేకూర్చేలా పదే పదే పవన్ కల్యాణ్ కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పలుదఫాలు పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశమయ్యారు. కేడర్‌తో కూడా చర్చించారు. ఎక్కడా పోటీ విషయాన్ని ప్రస్తావించకుండానే పరిస్థితులపై పవన్ కల్యాణ్ ఆరా తీసినట్టు చెప్పుకుంటున్నారు. దీనిపై ఇంకా చర్చలు నడుస్తున్నాయని... వారం పదిరోజుల్లో పవన్ పోటీపై క్లారిటీ వస్తుందని అంటున్నారు. అప్పుడు కాని పవన్ వెళ్లేది అసెంబ్లీకా, పార్లమెంట్‌కా అనేది లేదు.

కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి జనసేనాని పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాపు సామాజిక వర్గం ఓట్లు బలంగా ఉండే కాకినాడ సీటు సేఫ్టీగా ఉంటుందని ఆయన భావిస్తున్నారు. అందుకే ఆయన పదేపదే ఆ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనే పర్యటిస్తున్నారని తెలిసింది. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌పై పవన్ ఒంటికాలుపై లేవడానికి కారణం కూడా ఇదేనని చెబుతున్నారు. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని అసెంబ్లీ సీట్లలో జనసేనకు బలమైన ఓటు బ్యాంకు ఉన్నట్లు అన్ని సర్వేల్లో తేలింది. కాబట్టి పవన్ ఇక్కడి నుంచే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని తేలిపోవడంతో...పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ప్రధాని మోదీ (ఔజీసιనిటసజీ ఓనీటతి) వద్ద తనకు ఉన్న పలుకుబడితో పవన్ కావాలనుకుంటే ఎప్పుడో కేంద్రమంత్రి అయ్యిండే వారు కానీ....ప్రజాబలంతో గెలిచే చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆయన బలంగా నిర్ణయించుకున్నారు. కావున లోక్‌సభ బరిలో దిగుతున్నారని తెలుస్తోంది. ప్రధాని మోదీ నుంచి కేంద్రమంత్రి పదవిపై హామీ వచ్చిన తర్వాతే ఆయన లోక్‌సభ బరిలోదిగుతున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

# గవర్నర్ నజీబ్‌ను కలిసిన దళిత సంఘాలు

**కోడికత్తి శీనుకు న్యాయం చేయాలని వినతి**

అమరావతి,ఫిబ్రవరి 3అక్షరం న్యూస్)

రాష్ట్రంలో దళితులు, ముస్లింలపై జరుగుతున్న దాడులపై నివేదిక సమర్పించటానికి రాష్ట్ర గవర్నర్‌ను సమతా సైనిక్ దళ్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కలిశాయి. వీరితో పాటు కోడి కత్తి శ్రీను తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బరాజు, దళిత సంఘాల నేతలు సైతం వెళ్లారు. ఐదున్నరేళ్ళుగా జైలులో మగ్గుతున్న కోడి కత్తి శ్రీనివాసరావును బెయిల్ మంజూరు కూడా చేయకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందని పలు రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు శుక్రవారం ఏపీ గవర్నర్ నజీర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. కోడి కత్తి కేసు సంఘటనతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్న పూర్తి వివరాలను తెలియజేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాల సంఘటనలను కూడా వివరించారు. గవర్నర్ సావధానంగా అన్ని అంశాలను విన్నారని.. న్యాయం చేస్తారన్న నమ్మకం ఉందని నేతలు చెప్పారు.

# అద్వానీకి భారతరత్న పురస్కారం...అభినందనలు తెలిపిన టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి3అక్షరం న్యూస్

దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'కు ఎంపికైన మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీపై అభినందనల వెల్లువ కురుస్తోంది. పలువురు రాజకీయ రంగ ప్రముఖులు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు కూడా అద్వానీకి భారతరత్నపై స్పందించారు. దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'కు ఎంపికైన ఎల్‌కే అద్వానీకి ఆయన అభినందనలు తెలిపారు. అద్వానీ దేశం పట్ల అంకితభావం, ఆదర్శప్రాయ కృషి చేశారని అన్నారు.

## పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ మాజీ ఎన్టీపీసీ డీజీఎం



జ్యోతి నగర్ ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో సూపర్వైజర్ అధికారిగా పనిచేసిన ఆరేపల్లి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎన్ టి పి సి జాతీయ మేధావుల ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు, జాతీయ స్వచ్ఛంద సేవ సంస్థల అధ్యక్షులుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ సంఘం గౌరవ అధ్యక్షులుగా సింగరేణి వ్యాప్తంగా అరెపల్లి రాజేందర్ అందరికీ సుపరిచితులే. ఎన్టీపీసీ సిఎస్ఆర్ డిపార్ట్మెంట్, హెచ్ఆర్ డిపార్ట్మెంట్ డిపార్ట్మెంట్లో పనిచేసి 1983 నుండి కాకా వెంకటస్వామి కి కుడి భుజంగా నాలుగు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి పనిచేసి గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని అనేక గ్రామాలతో సంబంధం ఉన్నాయి ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించడం స్థానిక సమస్యల పరిష్కారించడంలో ముందుంటారు. సేవా కార్యక్రమాల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల అభివృద్ధికి పాటుపడేవారు . సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో నీ అన్ని డివిజన్లో పరిచయం ఉన్న రాజేందర్ పెద్దపల్లి టికెట్ అడగడం ఆ పార్టీకే మంచిదని పలువురు అంటున్నారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కు స్వయానా తమ్ముడు.

## వృక్ష సంపదను రక్షించండి

**హన్మకొండ డిప్యూటీ కలెక్టర్ వై వి గణేష్**



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఫిబ్రవరి 3ు- మానవ మనుగడ సర్వ జీవుల సుఖ జీవనానికి వృక్ష సంపదను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని 2004లో అప్పటి ఎమ్మార్వో వై వి గణేష్ పర్యావరణ పరిరక్షణ గ్రీన్ చర్ల పేరుతో హరిత ఉద్యమానికి పునాది వేశారు. వివరాల లోనికి వెళితే పర్యావరణ పరిరక్షణ కమిటీ పేరుతో 20 సంవత్సరాల క్రితం ఓ హరిత ఉద్యమానికి తెరలేపారు. హరితహారం మొక్కల పెంపకం గ్రీన్ రెవల్యూషన్ వంటి పథకాలు లేవు. ప్రజలలో వీటిపై కనీస అవగాహన కొరవడిన రోజులలో అప్పటి ఎమ్మార్వో వై వి గణేష్ ఇచ్చిన స్ఫూర్తితో మండలంలోని ఔత్సాహికులంతా ఒక సంఘటిత శక్తిగా ఏర్పడి పురజనుల నుండి సేకరించిన నిధి తో రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 4000 మొక్కలను నాటించడం జరిగిందని పర్యావరణ పరిరక్షణ కమిటీ బాధ్యులు తెలిపారు. అంతేకాకుండా మొక్కలను రక్షించడం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ ద్వారా 350 ట్రీ గాడ్స్ ను తయారుచేసి వాటిని పరిరక్షించడంలో పర్యావరణ పరిరక్షణ కమిటీ బాధ్యుల కృషి అభినందనీయం. నాటి మొక్కలే నేటికీ భారీ వృక్షాలుగా వృద్ధి చెంది ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా భారీ వృక్షాలుగా ఏర్పడి బాటసారులకు నీడను ఇస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. 20 సంవత్సరాల క్రితం అంకురార్పణ చేసిన ఈ శుభ సమయాన్ని గుర్తుంచుకొని ప్రజలలో మరింత స్ఫూర్తిని నింపాలని అప్పటి ఎమ్మార్వో ఇప్పటి డిప్యూటీ కలెక్టర్ వైవి గణేష్ పర్యావరణ పరిరక్షణ కమిటీ ఏర్పడి 20 సంవత్సరాలు అయిన శుభ సందర్భంగా చర్ల గ్రామానికి విచ్చేసి తను నాటిన మొక్కలను తనివితీరా ఆలింగణం చేసుకొని అలనాటి మధుర స్మృతులు మరొకసారి నెమర వేసుకున్నారు. 20 సంవత్సరాల తరువాత చర్ల గ్రామానికి విచ్చేయుచున్న వైవి గణేష్ కు పుర ప్రముఖులు ఔత్సాహికులు పర్యావరణ పరిరక్షణ కమిటీ బాధ్యులు ఘన స్వాగతం పలికారు. ఆనాటి మధుర స్మృతులను మరొక్కసారి నెమరు వేసుకుంటూ అప్పుడు నాటినటువంటి మొక్కలను తనివి తీరా చూసి ఆనందించారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు పర్యావరణ పరిరక్షణ బాధ్యులు ఔత్సాహికులు యువకులు సంఘ సేవకులు రాజకీయ నాయకులు వృక్షో రక్షతి రక్షితః అంటూ నినాదాలు చేస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు.

## బ్రిలియంట్ ఒలంపియాడ్ లోడిస్టిక్ టాపర్గా నిలిచిన గిరిజన ఆణిముత్యం మోక్షిత్ నాయక్

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రంగ బంజర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం ధర్మసోత్ నాగేశ్వర నాయక్ స్వాతి బాయిదంపతుల కుమారుడు ధర్మసోత్ మోక్షిత్ నాయక్ సెంచరీ టెక్నో స్కూల్ కల్లూరు స్కూల్ నందు మూడవ తరగతి చదువుతున్నాడు నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన. మాథ్స్ ఒలంపియాడ్. పరీక్షల్లో డిస్టిక్ టాపర్గా నిలిచాడు. టాపర్గా గా నిలిచినందుకు తల్లిదండ్రులు. గ్రామస్తులు. సంతోషానికి వ్యక్తం చేశారు. మోక్షిత్ నాయక్. వరల్డ్ ఎజీగా. టాపర్గా నిలవాలని వారు కోరారు.



# సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించాలి

- **ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్**
- **క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి**
- **విద్యార్థులు మంచి పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలి**
- **ఎల్లమ్మ చెరువు వద్ద నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ**



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి- 03 అక్షరం న్యూస్‌బీ సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించుకోవాలని, సమాజంలో పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధి నియంత్రణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి. హేమంత్ కుమార్ అన్నారు.

శనివారం పెద్దపల్లిలోని ఎల్లమ్మ చెరువు వద్ద క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి. హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి. హేమంత్ కుమార్ మాట్లాడుతూ,లి క్యాన్సర్ వ్యాధి సమాజంలో వేగంగా విస్తరిస్తుందని, క్యాన్సర్ నియంత్రణకు పాటించాల్సిన నియమాలు, మన జీవన శైలిలో రావాల్సిన మార్పులు, తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మారుతున్న సాంకేతికతను వినియోగించు కోవాలని సూచించారు.

విద్యార్థులు చిన్నతనం నుంచి తల్లిదండ్రు లను గౌరవించాలని, ఏ అంశం పట్ల భయం లేకుండా బ్రతకాలని, సమాజంలో చెడు అధికంగా ఆకర్షింపచేస్తుందని, చెడు మార్గాల వైపు వెళ్ళకుండా విద్యార్థి దశ నుంచి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దేశానికి మన వల్ల లాభం లేకపోయినా పర్వాలేదు కానీ నష్టం చేయకూడదని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో తగ్గించాలని, ఎల్లమ్మ చెరువు వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఉన్న సమాజంలో అందరి వద్ద గూగుల్, అంతర్జాలం అందుబాటులో ఉందని, సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థి దశ నుంచి మంచి విషయాలను సమాజంలో జరుగుతున్న అంశాలను తెలుసుకోవాలని, నేషనల్ డిజిటల్ లైబ్రరీ ను ఐఐటీ విద్యార్థులు రూపొందించారని ఇందులో రెండు కోట్ల వరకు పుస్తకాలు ఆన్లైన్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, పిల్లలు మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, పెద్దపల్లి డిసిపి ఎం.చేతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, %ణతీూ%.మధుకర్ రెడ్డి, ఆసంక్రమిత వ్యాధుల నివారణ ప్రాజెక్ట్ ఆఫీసర్, శ్రీనివాస్, శంకర్ , సంకీర్తన, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, పెద్దపల్లి కృష్ణ సి.ఐ , మల్లేష్, ఎస్.ఐ ,శ్రీపతి సత్తయ్య, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్శ్రీ బి.సంతోష్, తాని నరేష్, శరత్ మరియు ఇతర న్యాయవాదులు,శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల %చీూ% కోఆర్డినేటర్ మరియు విద్యార్థులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు విద్యార్థులుపోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- **రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క)**
- **ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ**
- **రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు**
- **ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలి**
- **ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలి**
- **ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీల పాలన అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి**



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -03 అక్షరం న్యూస్‌బీ ప్రత్యేక అధికారుల పాలనలో మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు.

శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

లిలిరాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికిప్రత్యేక అధికారులను నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత,హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు.

ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను, యువతను, మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామాలలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే వచ్చే నష్టాలపై అవగాహన సైతం కల్పించాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని, పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు.

ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు.

మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు.

గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ,లి గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ విధి నిర్వహణ, విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు.

త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నీటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారు చేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానంపై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ సంభందిత అధికారులతో మాట్లాడుతూ,లి ప్రత్యేక అధికారులుగా గ్రామాలలో బాధ్యతలు తీసుకున్న అధికారుల నివేదిక సమర్పించాలని మండల పంచాయతి అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను గ్రామాలలో మహిళలు, యువత ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పకడ్బందీగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని, అవసరమైన చోట నీటి సరఫరా పనులు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం సైదాపూర్ మండలం ఎరుకల గూడెం గ్రామానికి చెందిన ఎడ్ల చంద్రకళ తిరుపతి దంపతులు ద్విచక్ర వాహనంపై ముల్కనూర్ వచ్చి తిరిగి వెళుతున్నారు. అదే సమయంలో గోవర్ధనగిరి కి చెందిన శ్రీనివాస్, మరో వ్యక్తి భీమదేవరపల్లి క్రాస్ వద్ద ఎదురుగా వచ్చి చంద్రకళ తిరుపతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. శ్రీనివాస్ కు ముఖంపై తీవ్రంగా గాయాలు కాగా, క్షతగాత్రులను 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# గ్రామంలో కావాలనే చేస్తున్న ఆచార ప్రచారాలను నమోద్దు...

**పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను**



ఖమ్మం/వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

గ్రామంలో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారి మాటల్లో నిజం లేదని, ఇటువంటి వాటిని ప్రజలు నమ్మవద్దని పెద్దమనగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ ఐదేళ్ల తన పదవి కాలంలో గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేశానో మండలంలో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఆరోగ్య సమస్యల వల్ల ఒకరు ఇద్దరు చనిపోతే పారిశుద్ధ్యం లోపించి చనిపోయారని తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని, వీటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. తాను పదవిలో ఉన్న లేకపోయినా గ్రామ ప్రజల శ్రేయస్ కోసమే పనిచేస్తానన్నారు. సర్పంచిగా గ్రామపంచాయతీకి వచ్చే నిధులతో పాటు తన సొంతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసం కొంతమంది కుటీల ప్రయత్నాలు చేస్తున్నారని, వీటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని, వారికి త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తనకు ఇంతకాలం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీలో చేరిన నర్సంపేట నియోజకవర్గ యువ నేత రాణాప్రతాప్ రెడ్డి,బీఆర్ఎస్ కౌన్సిలర్లు..



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్/

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షలో బిజెపిలో చేరిక, బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకుడు రాణా ప్రతాపరెడ్డి ఆ పార్టీకి, కన్వీనర్ పదవికి రాజీనామా చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ పై సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన పరిణామాలతో పార్టీకి రాజీనామా చేశారు. వారంతా శనివారం బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో , రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరితో పాటు నియోజవర్గ చెందిన పలువురు నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ లో చేరినవారిలో గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , ఏడో డివిజన్ కౌన్సిలర్ మినుముల రాజు, నాల్గో డివిజన్ కౌన్సిలర్ శీలం రాంబాబు, రెండో డివిజన్ కౌన్సిలర్ జుర్రు రాజు, మూడో డివిజన్ కౌన్సిలర్ బాదావత్ కవిత-వీరన్న, 17వ డివిజన్ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, తదితరులు వీరితో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బీజేపీ లో చేరారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ షీటీం పై అవగాహన



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్

పెద్దపల్లి డిసిపి ఆదేశానుసారం శనివారం రోజున ట్రినిటీ డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు షీటీం గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి సిఐ ఆర్ కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం బయోమెట్రిక్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించి విద్యార్థులను అవగాహన పరిచినారు అదేవిధంగా ఎవరైనా విద్యార్థులు ఇతరులచే ఇబ్బందులకు గురి కాబడుతున్న వారు పెద్దపెల్లి షీటీం ను సంప్రదించవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ పెద్దపల్లి ఎస్సై బి.మల్లేష్ హాజరు కావడం జరిగింది

## జూనియర్ ఎన్టీఆర్ కి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రి పొంగులేటి సోదరులు..



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

జూనియర్ ఎన్ టీ ఆర్ కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహ ఆహ్వాన పత్రిక ను అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు, పొంగులేటి ప్రసాదరెడ్డి

# అధికారులు సమన్వయంతో పని చేయాలి...

- ప్రజా ప్రతినిధులదే అగ్ర తాంబూలం...
- రైల్వే పని తీరు మారాలి..
- కాంగ్రెస్ పథకాలపై నామ అరా..
- ఖమ్మం జిల్లా దిశ కమిటీ సమావేశంలో
- కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులతో
- ఎంపీ నామ నాగేశ్వరరావు సమీక్ష



ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే ప్రజా ప్రతినిధుల సంపూర్ణ భాగస్వామ్యంతో అధికారులు సమన్వయం చేసుకొని ఖమ్మం జిల్లాను మరింత ప్రగతి పథంలో నడిపించాలని బీఆర్ ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ ఖమ్మం జిల్లా కమిటీ ఛైర్మన్ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలోని డిపిఆర్సీ భవనం లో నామ నాగేశ్వరరావు అధ్యక్షత న దిశ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల పురోగతిపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ వివిధ శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎక్కువుగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై ఉంటారు కనుక అధికారులు వారికి ప్రధమ ప్రాధాన్యత ఇచ్చి, వారు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అధికారులపైనే ప్రధాన బాధ్యత ఉందన్న సంగతిని గుర్తించాలన్నారు.

### రైల్వే పనితీరు మారాలి..

రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని నామ అన్నారు. శాఖకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించి ఎంపీ కి సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇలా ఎందుకు జరుగుతుంది... ప్రతి మీటింగ్ లో దీని గురించి చెబుతున్నా రైల్వే అధికారుల్లో మార్పు రావడం లేదని తెలిపారు. శాఖకు సంబంధించిన అభివృద్ధి పనుల పురోగతి గురించిన సమగ్ర సమాచారమే ఉండడం లేదన్నారు. కానీ కేంద్ర రైల్వే మంత్రి మాత్రం స్థానికంగా ఎంపీకి అన్ని విధాలా ప్రాధాన్యత ఇస్తున్నామని అంటారని, జిల్లాల్లో మాత్రం అధికారులు ఈ విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పనులను త్వరితగతిన పూర్తి చేసి, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తన నియోజకవర్గ%శీ% పరిధిలో చేపట్టిన ఆర్యూబీ, అండర్ పాస్ లు, వంతెనలు,అప్రోచ్ రోడ్లు, ఆర్ ఓబీ లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కొత్త వాటికి త్వరగా సర్వేలు చేసి, డీపీఆర్ లు సిద్ధం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. డోర్నకల్ -, మిర్యాలగూడ, డోర్నకల్ -, జాన్ పహాడ్, మూడో రైల్వే లైన్ తదితర వాటి గురించి సమీక్షించారు. కొత్త రైలు మార్గాల విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కొత్త రైలుమార్గం అలైన్మెంట్ సంగతి ఏమి చేశారని గట్టిగా అడిగారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నామని , కానీ బాగా ఆలస్యం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఈ విషయమై ప్రస్తావించగా అధికారులు వివరణ ఇచ్చారు. మధిర ఆర్యూబీ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని, ఇది లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని నామ అన్నారు.

### జాతీయ రహదారుల పై సమగ్ర చర్చ..

జిల్లాలోని అన్ని రకాల జాతీయ రహదారుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఎంట్రీస్, ఎగ్జిట్స్ గురించి, వైరా వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలటంపైనా ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా, సమీక్షించారు. ధ్వంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్స్ కు ఏర్పాటుకున్న అవాంతరాలను తొలగించి, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు.

పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ లో టెండర్లయిన పనులను కూడా రద్దు చేస్తున్నారని కొందరు ప్రజా ప్రతినిధులు నామ దృష్టికి తీసుకురాగా , ఇలా ఎందుకు చేస్తున్నారని అధికారులు ను ప్రశ్నించారు. గతంలో మంజూరైన ఇళ్ల విషయంలో కూడా ఇలాగే చేస్తున్నారని, బేస్ మట్టాలు కట్టుకున్నామని, ఈ ఖర్చు ఎవరిస్తారని ప్రశ్నించారు. ఇంకా మున్సిపాలిటీల్లో బిల్లులు ఆగిపోతున్న అంశాలపై ప్రజా ప్రతినిధులు అవేధన వ్యక్తం చేశారు. పరిశ్రమలపై నామ మాట్లాడుతూ జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలన్నారు. వారిని ఏ విధంగానూ ఇబ్బంది పెట్టవద్దని అధికారులను కోరారు. తాను గ్రానైట్ పెట్టినప్పుడు జిల్లాలో ఒక్కటి కూడా లేదని, యువతకు ఉద్యోగాలు కల్పించామని, అధికారుల నిర్వాకం వల్ల ఉన్న పరిశ్రమలు మూత పడితే నిరుద్యోగ యువత పరిస్థితేమిటని అన్నారు.

### కాంగ్రెస్ పథకాలపై నామ ఆరా...

ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు ఎంత వరకు వచ్చాయని అధికారులను ఆరా తీశారు. రూ.500 కే గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఎంత వరకు వచ్చిందని వవిద్యుత్ అధికారులను అడిగారు. జిల్లాలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి ? ఈ పథకం ద్వారా ఎంత మంది లబ్ది పొందుతారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.. ఎంతమందికి లబ్ది చేకూరుతుందని అధికారుల ను అడగ్గావారు సమాధానం ఇచ్చారు. వీటికి సంబంధించి ఇంకా తమకు ఎటువంటి గైడ్ లైన్స్ రాలేదన్నారు. కొనిజర్ల వద్ద నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వారు ఇంకా భూమి కావాలని రైతులపై వత్తిడి తెస్తున్నారని, ఇప్పటికే 113 ఎకరాలు ఇచ్చామని, ఇంకా కావాలంటున్నారని ప్రజా ప్రతినిధులు తెలపగా సమస్యను అక్కడే ఉన్న అదనపు కలెక్టర్ దృష్టికి తీసికెళ్లారు నామ. రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటించి తీరాల్చిందేనని, ఎంపీ ని అభివృద్ధి పనుల విజిట్ కు పిలవాలని, శంకుస్థాపన, ప్రారంభోత్సవలకు విధిగా పిలవాలని జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు అన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ, జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ కలెక్టర్ , ఎంపీపీ లు, నామినేటెడ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం....!

**హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 03 (అక్షరం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..

రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని అన్నారు.. గత ఎన్నికల్లో నా గెలుపు కోసం కష్టపడ్డాం ప్రతి ఒక్కరిని చూశానని అందర్నీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు.. ప్రజల ఆశీర్వాదాలవల్ల మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,ఎన్నికల ప్రచారం సమయంలో మనం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.. సమస్యల పరిష్కారానికి మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ నుండి అత్యధిక మెజారిటీ ఇద్దాం అని, ఏ ఎన్నిక జరిగిన అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ముందుకు పోదాం అన్నారు..

వేములవాడ నియోజకవర్గంలో పాటు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం అన్నారు.. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన విటీడీఏ సమావేశం నిర్వహించినట్లు గుర్తు చేశారు..నా గెలుపులో భాగస్వామైనా ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటాను అన్నారు..

# బాల సాహిత్యంలో సరికొత్త వెలుగు....జాతీయ స్థాయి పుస్తక సమీక్ష

**పోటీల్లో 34 మంది విద్యార్థులకు**

**బహుమతులు.. త్వరలోనే పుస్తకావిష్కరణ,**

**బహుమతి ప్రదానోత్సవ సభ**

**పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు**

**పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు**

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

సమాజ హితం కోరి సాహిత్యాభివృద్ధి జరగాలనే తపనతో బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లోనున్న ప్రతిభను వెలికితీసేందుకు పురిమళ్ల ఫౌండేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీల్లో 34 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విభిన్నమైన రీతిలో పోటీలను పెడుతూ, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ, పుస్తక ప్రచురణలతో ముందుకు సాగుతున్న తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పుస్తక సమీక్షల పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 200 మందికి పైగా విద్యార్థులు సమీక్షలు పంపారని తెలిపారు. వీరిలో 34 మందిని విజేతలుగా ఎంపిక చేశామని తెలిపారు. విద్యార్థులు చక్కటి సమీక్షలు రాసే ప్రయత్నం చేసారని వారిని ఇంకా ప్రోత్సహిస్తే బాగా రాయగలరనే నమ్మకం కలిగిందని పేర్కొన్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా 34 సమీక్షలన్నింటినీ కలిపి పుస్తక రూపంలో తీసుకొస్తున్నట్లు తెలిపారు. విజేతలకు సమాన నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందచేయనున్నట్లు తెలిపారు. సమీక్షలు పంపించిన విద్యార్థులకు, చేయూతనందించిన ఉపాధ్యాయులకు

ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. త్వరలో ఖమ్మం కేంద్రంగా సమీక్షల పుస్తక ఆవిష్కరణ, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరుగనుందని వారు తెలిపారు.

## మల్లు నందిని విక్రమార్క కి ఘన స్వాగతం పలికిన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: శనివారం గాంధీభవన్ లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థినిగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ..... దరఖాస్తు చేయడానికి ఖమ్మం నుండి వందలాది కార్లలో వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గాంధీభవన్ కి ర్యాలీగా తరలివచ్చిన అమ్మా ఫౌండేషన్ చైర్మన్, ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని విక్రమార్క కి గాంధీభవన్ లో ఘన స్వాగతం పలికి శాలువా కప్పి అభినందనలు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ %జ% స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ తెలిపారు.



# నేడు తుమ్మల యుగేందర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం....

• కార్పొరేటర్ మలీదు జగన్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్ :/

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ జన్మదినం సందర్భంగా ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లోని సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఆదివారం తలసేమియా బాధితుల సహాయార్ధం భారీ రక్తదానం కార్యక్రమం కలదు అని రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ఇంచార్జ్3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ తెలిపారు.కావున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో హాజరు అయి ఎక్కువ మంది రక్తదానం చేసి తలసేమియా బాధితులకు అండగా నిలవాలని అని అన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసిన రాయల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ :/

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వం కోసం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ గాంధీభవన్ లో శనివారం దరఖాస్తు చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలుతన అభిమానులతో కలిసి వెళ్ళిన ఆయన 50 వేల దరఖాస్తు ఫీజు చెల్లించి అప్లికేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మెజార్టీ సీట్లు వస్తాయన్నరు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారని పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ని గెలిపిస్తారని ఆయన తెలిపారు...

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వం కోసం మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి దరఖాస్తు...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్ :/

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తరపున శనివారం ధరకాస్తును హైదరాబాద్ గాంధీ భవన్ లో సత్తుపల్లి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్వి వి స్ చౌదరి టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల పృథ్వి చౌదరి మల్లేపల్లి దయాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు తోటకూర రామకృష్ణ మహేష్ మువ్వా కృష్ణార్జున్ తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజారాం పేట సొసైటీ డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ లోకి..



..తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరిక

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్ :/

నేలకొండపల్లి మండలం రాజారాంపేట సొసైటీకి చెందిన డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈవూరి శ్రీనివాస రెడ్డి కనమర్లపూడి రాము కొడాలి గోవిందరావు శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్‌కు శుభలేఖను అందజేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్ :/

జూనియర్ఎన్టీఆర్ ని ఆయన నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

# దేశ బడ్జెట్ లో బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు మొండి చేయి :

• ప్రభుత్వ విద్యా రంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదు..
• దేశ జీడీపీలో 20 శాతం విద్యారంగానికి కేటాయించాలి..
• ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే,.ఫహీమ్ దాదా...



దేశంలో మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విద్య రంగం గురించి అబద్ధాలు మాట్లాడారని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ఒక ప్రకటనలో తెలిపారు విద్యకు సంబంధించిన ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ నుండి ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందని ఆయా వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని కోరుతున్నామన్నారు మంత్రి ప్రసంగం ఉన్నత విద్యారంగంలో విద్యార్థినిల ఎంరోమెంట్ 28% పెరిగిందని సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మెడికల్ విభాగాల్లో విద్యార్థినిల చేరిక 43 శాతం నమోదయిందని ఇదే ప్రపంచంలో అత్యున్నతమైనదని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు తమ ప్రభుత్వం విద్యార్థినుల చదువుల పట్ల అంకితభావంతో లింగ సమానత్వం పనిచేస్తుండడం ఉట్టి బూటకపు మాటలని తెలిపారు 2014లో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి విద్యార్థినిలు చదువులకు దూరమయ్యారని బిజెపి ప్రభుత్వం విద్యార్థినిలా చదువుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కేంద్రీయ విద్యాలయాల్లో నవోదయలో విద్యార్థినీలా చదువుల కోసం ప్రభుత్వం ఏమి చేసిందన్నారు కేంద్ర విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కొరత ఉందని ప్రతి ఏటా విద్యార్థినిల డ్రపాట్స్ సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలో స్కిల్ ఇండియా భాగంగా 1.4 కోట్ల మంది యువతను నైపుణ్యం కలిగిన యువతగా తీర్చిదిద్దామని చెబుతున్న ప్రభుత్వం దేశంలో ఎంతమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు చెప్పాలన్నారు, మెడికల్ కళాశాలల ఏర్పాటు చేస్తున్నట్టు చెబుతున్న ప్రభుత్వ 2019 నేషనల్ మెడికల్ కమిషన్లు అనేక మార్పులను చేస్తూ తీసుకొచ్చిన చట్టం విద్యార్థులకు ఓయ్ తాడుగా మారిందన్నారు నూతన ఉన్నత విద్యాసంస్థలు ఐటిఐ లు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఎయిమ్స్ కళాశాలలు, ఏర్పాటు చేసినప్పటికీ ఆయా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయించడం లేదన్నారు. 390 కి పైగా ప్రవేట్ యూనివర్సిటీల అనుమతిలిచ్చి ప్రభుత్వ యూని వర్సిటీలను నిర్వీర్యం చేశారన్నారు నూతన జాతీయ విద్యా విధానం ద్వారా రాష్ట్రాల హక్కులను లాక్కొని విద్యపై కేంద్రం పూర్తిస్థాయి నియంత్రణ కోసం ప్రయత్నిస్తుం దన్నారు ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని కోరారు.

# స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి :




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.03/ అక్షరం న్యూస్బీ

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (%చీూూూ%) ఆదేశాల ప్రకారం జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించడం మరియు న్యాయస్థానాల ముందు వారి బాల్యత్వాన్ని నిరూపించడానికి అవసరమైన చట్టపరమైన సహాయం అందించడం లక్ష్యంగా "యువతను పునరుద్ధరించడం" పేరుతో పాన్-ఇండియా క్యాంపెన్ లో భాగంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించి జైలు లో ఉన్న ఖైదీలకు న్యాయ అవగాహన కల్పించి క్యాంపెయిన్ ఉద్దేశంను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, జైలు సూపరింటెండెంట్ ఉపేందర్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బాసం శారద,జైలు విసిటింగ్ లాయర్స్ పేరాల వెంకటేశ్వర్లు, పి ఆర్ తిరుమలరావు, పేరాల నాగరాజు, మ్ వి రమణ, టి లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి రజాక్‌ను సన్మానించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.03/ అక్షరం న్యూస్**

సింగరేణి ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ఎం.డి.రజాక్ చుంచుపల్లి మండలం విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ తరఫున సభ్యులు కలిసి రజాక్ కు శుభాకాంక్షలు తెలిపారు. రజాక్ . ఇప్పటివరకు హిందూ దేవాలయాలకు మరియు ఏరియాలలో నిర్వహించే గణేష్ మండపాలకు చేసినటువంటి సహాయ సహకారాలకు వారికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టభద్రులు ఓటు హక్కు నమోదుకు ఫిబ్రవరి 6, 2024 వరకు మాత్రమే అవకాశం

• జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారు...
• నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు నమోదుకు అర్హులు...
• జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా...



భద్రాద్రికొత్త గూడెం జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్ :

వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసనమండలికి జరుగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుకు నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు అర్హులని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారని చెప్పారు. ఓటుహక్క నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాలతో పాటు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయాల్లో దరఖాస్తులు అందచేయాలని చెప్పారు. %ష్ట్రజూం://ఎవశీంవతీఎం2 ".వశ్రీఖఅస్త్రుఖఖ.ఆఅ/మీాజ/టశీతీ ఎ18.ఖంజూఇ% వెబ్సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఓటు హక్కు నమోదుకు ఫిబ్రవరి 6, 2024 వరకు మాత్రమే అవకాశం ఉందని, ఇంకనూ నమోదు కానీ వారు తక్షణమే నమోదు కావాలని చెప్పారు. మూడు రోజులు మాత్రమే సమయం ఉన్నదని పట్ట భద్రుల ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని, ఓటరు ముసాయిదా జాభితా పరిశీలన చేసుకుని అభ్యంతరాలు తెలియచేయడానికి

ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతారాలు పరిష్కారం తదుపరి తుది ఓటరు జాభితా 04.04.2024 ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు నమోదుకు అర్హులని చెప్పారు. ఓటరు నమోదుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్, డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు ఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చే బూతు స్థాయి అధికారులకు ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు.

# దేశ బడ్జెట్ లో విద్యార్థులకు మొండి చెయ్యి

• ప్రభుత్వ విద్యారంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదు
• దేశ జీడీపీలో 20 శాతం విద్యారంగానికి కేటాయించాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిఎస్.కే.ఫహీమ్ దాదా



భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఫిబ్రవరి.03 అక్షరం న్యూస్ : బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యారంగం గురించి అబద్ధాలు మాట్లాడారని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ఆరోపించారు. విద్యకు సంబంధించిన ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ నుండి ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందని, ఆయా వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని కోరుతున్నామన్నారు . మంత్రి ప్రసంగం ఉన్నత విద్యారంగంలో విద్యార్థినుల ఎంరోమెంట్ 28 శాతం పెరిగిందని సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మెడికల్ విభాగాల్లో విద్యార్థినిల చేరిక 43 శాతం నమోదయిందని ,ఇదే ప్రపంచంలో అత్యున్నతమైనదని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం విద్యార్థినుల చదువుల పట్ల అంకితభావంతో లింగ సమానత్వంతో పనిచేస్తుండడం ఉట్టి బూటకపు మాటలని మండిపడ్డారు. 2014లో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి విద్యార్థినిలు చదువులకు దూరమయ్యారని, బిజెపి ప్రభుత్వం విద్యార్థినిల చదువుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కేంద్రీయ విద్యాలయాల్లో నవోదయలో విద్యార్థినీల చదువుల కోసం ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కొరత ఉందని ,ప్రతి ఏటా విద్యార్థినిల డ్రాప్ ఔట్స్ సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలో స్కిల్ ఇండియా భాగంగా 1.4 కోట్ల మంది యువతను నైపుణ్యం కలిగిన యువతగా తీర్చిదిద్దామని చెబుతున్న ప్రభుత్వం దేశంలో ఎంతమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు చేస్తున్నట్టు చెబుతున్న ప్రభుత్వ 2019 నేషనల్ మెడికల్ కమిషన్లు అనేక మార్పులను చేస్తూ తీసుకొచ్చిన చట్టం విద్యార్థులకు ఉరి తాడుగా మారిందన్నారు. ఉన్నత విద్యాసంస్థలు ఐటిఐ లు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఎయిమ్స్ కళాశాలలు, ఏర్పాటు చేసినప్పటికీ ఆయా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయించడం లేదన్నారు. 390 కి పైగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతిలిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా రాష్ట్రాల హక్కులను లాక్కొని విద్యపై కేంద్రం పూర్తిస్థాయి నియంత్రణ కోసం ప్రయత్నిస్తుందన్నారు ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

# ఏసి స్లీపర్ క్లాస్ బస్సులను ప్రారంబించిన మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు



హన్మకొండ జిల్లా / న్యూ బస్టాండ్/ అక్షరం న్యూస్: హన్మకొండ బస్టాండ్ నందు దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి నూతన ఏసి స్లీపర్ క్లాస్ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కె ఆర్.నాగరాజు అనంతరం ఆర్టీసీ లో పనిచేసి చనిపోయినవారి కుటుంబసభ్యులకు కండక్టర్ గా కారణ్య నియమాక పత్రాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్టీసీ ఆర్ఎంఓ , డిప్యూటీ ఆర్ఎంఓ, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త, మునిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, తో ఆర్టీసీ అధికారులు సిబ్బంది ,కారణ్య నియమాక పత్రాల అందుకున్న వారితో తదితరులు పాల్గొన్నారు....

# 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశు ద్య కార్యక్రమాలు నిర్వహించాలి

- ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలను, యువతను భాగస్వాములను చేయాలి..
- యువత గంజాయి, గుట్కా, మద్యం వంటి దురలవాట్లకు బానిసకాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి....
- వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్త గూడెం /ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్ :

గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణ, వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, ఉపాధిహామి పథకం పనులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశు ద్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలను, యువతను భాగస్వాములను చేయాలని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చివరిరోజైన 15వ తేదీన పండుగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి కలెక్టర్లు ప్రశంసా పత్రాలు జారీ చేయాలని తెలిపారు . యువత గంజాయి, గుట్కా, మద్యం వంటి దురలవాట్లకు బానిసకాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దురలవాట్లు వల్ల కలిగే దుష్పపరిణాలను తెలియచేయాలని చెప్పారు. ప్రారంభ రోజున గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలని, తదుపరి కార్యాచరణ మేరకు పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామాల్లో విద్యుత్, చెట్లు పెంపకం వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. గ్రామ పంచాయతీ విధులు నిర్వహణపై ప్రత్యేక అధికారులకు ఒక రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సర్పంచుల స్థానంలో విధులు నిర్వహించు ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధిలో ప్రధానభూమికని చెప్పారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. రానున్న వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందునుండే కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. మారుమూల గ్రామాలకు సైతం మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలని చెప్పారు. గ్రామాల వారిగా మంచినీటి పైపులైన్లు పరిశీలించి లీకేజిలను అరికట్టాలని చెప్పారు. మంచినీరు కలుషితం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఎలాంటి లీకేజిలు లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి సమస్య, పారిశుద్య కార్యక్రమాలక 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, అట్టి నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. మేడారం, నాగోబా జాతర్లకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ తేవొద్దని చెప్పారు. ప్లాస్టిక్ రహిత జాతర్లు జరుపుకోవాలని చెప్పారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ను ప్రజలు వినియోగించొద్దని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో గ్రామాలు, పట్టణాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ ను సైతం తొలగించి పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఉపాధిహామి పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ ద్వారా గ్రామాలను పరిశుభ్ర పరిచేందుకు భాధ్యతగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సుకు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల విధుల నిర్వహణపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పనకు మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ ప్రత్యేక పారిశు ధ్య కార్యక్రమాల్లో గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులను, ప్రజలను, మహిళా సంఘాలను, యువతను,భ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్, డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు ఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చే బూతు స్థాయి అధికారులకు ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు.

## ప్రాథమిక దశలోనే పిల్లల అనారోగ్య సమస్యలను గుర్తించాలి

- పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి డిఎం. హెచ్. ఓ డా.శిరీష



భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఫిబ్రవరి.03 అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్. శిరీష్ అధ్యక్షతన ఇమ్యునైజేషన్ అధికారులతో సమావేశం మరియు గత సంవత్సరంలో జిల్లాలో 0నుండి 5 సంవత్సరాల పిల్లల మరణాలపై సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా డిఎం. హెచ్. ఓ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే పిల్లల అనారోగ్య సమస్యలను గుర్తించాలని ,పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ,ఇందు కోసం వైద్యాధికారులు ,వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డా.వీరబాబు, డా.పుష్పాలత ,డి.ఐ. ఓ డా.బాలాజీ, సి. హెచ్. ఓ నాగభూషణం ,డిప్యూటీ డెమో ఫైజ్ మెహిఉద్దీన్ ,వివిధ పి. హెచ్. సీల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బీఆర్ఎస్ సమావేశం రసాభాస

**వనమా రాఘవ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ఎంపీ నామ ఎదుట నిరసనకు దిగిన కార్యకర్తలు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.03/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ ఎల్.ఐ.సి ఆఫీస్ పక్కన గల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం (తెలంగాణ భవన్) లో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ముఖ్య అతిథిలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ నామా నాగేశ్వరరావు , మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు వనమా సస్పెన్షన్ ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. వలస నేతలను ఎన్నికల ఇంచార్జి గా నియమించిన ఫలితం లేకపోయిందని వాపోయారు. ఎన్నికల్లో వనమా రాఘవ ను పార్టీ పక్కన పెట్టడంతో నే ఎమ్మెల్యే వనమా ఓటమి పాలయ్యారని ,వనమా రాఘవ సస్పెన్షన్ ను ఎత్తివేసి సమావేశంలో ఆహ్వానించాలని పట్టు బట్టారు. ఒకానొక సందర్భంలో మాజీ మంత్రి ,ఎంపీ చెప్పిన వనమా రాఘవ మద్దతుదారులు వినిపించుకోకుండా నినాదాలు చేశారు.

## 222 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్న కొత్తగూడెం 3టౌన్ పోలీసులు

**స్వాధీనం చేసుకున్న 222 కేజీల గంజాయి విలువ రూ.55,59,500 ఒక ఇన్నోవా కార్**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.03/ అక్షరం క్రైమ్ న్యూస్ ఈజీ మని కి అలవాటు పడి , గంజాయి లాంటి నిషేధిత మత్తు పదార్థాలను అమ్మి సొమ్ము చేసుకునే వ్యక్తుల పట్ల భద్రాద్రి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శు క్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో ఓల్డ్ బస్ డిపో వద్ద వాహానాలు తనిఖీలు చేస్తుండగా జి.జె.05ఆర్.జె4223 అను నంబరు గల ఇన్నోవా కార్లో 222 కేజీల గంజాయి దాని విలువ సుమారు రూ. 55,59,500 రూపాయల విలువ గల నిషేధిత గంజాయిని తరలిస్తుండగా నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం , జోద్ పూర్ జిల్లా ఉమ్మేద్ నగర్ గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తి మరియు అదే గ్రామానికి చెందిన ఇన్నోవా కార్ డ్రైవర్ సత్తం అనే వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా కోసం మహారాష్ట్ర కు చెందిన శరవన్ కైలాష్ వద్ద ఒప్పందం కుదుర్చుకున్నారు. వారి ఒప్పందం ప్రకారం ఒరిస్సా కు చెందిన సందీప్ మండల్ వద్ద గంజాయిని సేకరించి కొత్తగూడెం మీదుగా రాజస్థాన్ కు వెళ్లే క్రమంలో కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో ఓల్డ్ బస్ డిపో వద్ద వాహానాలు తనిఖీలు చేస్తుండగా జి.జె.05ఆర్.జె4223 అను నంబరు గల ఇన్నోవా కార్ అనుమానాస్పదంగా కనిపించడం తో తనిఖీ చేయగా కారులో 222 కేజీల గంజాయి లభ్యమైంది. ఇన్నోవా కార్ ను స్వాధీనం చేసుకుని ,ఇద్దరు నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గంజాయి తరలిస్తున్న ముద్దాయిలైన ఏ-1 మరియు ఏ-2 లను అరెస్టు చేసి శనివారం ఉదయం మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా సదరు ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించారు .

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించుకుదాం..

ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

ఎం.ఈ.ఓ కు సమ్మె నోటీసు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని, ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె మరియు గ్రామీణ బందును జయప్రదం చేద్దామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఈరోజు భద్రాచలం మండల ఎంఈఓ సమ్మయ్యకు సమ్మె నోటీసును అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మె మరియు గ్రామీణ బంధు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కూడా భాగస్వామ్యం అవుతారని, ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి నిర్వీర్యం చేసిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించే విధంగా చట్టం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత రెండు నెలలుగా కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సమ్మె నోటీసులు అందడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పి శివమ్మ, ఎం రాజేశ్వరి, ఎం సత్యవేణి, సిహెచ్ రమాదేవి, సిహెచ్ దమయంతి, అక్కల జ్యోతి, లక్ష్మి, నాగమణి, సుధా తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ టి పి స తెలంగాణ రెండవ యూనిట్ విజయవంతంగా పూర్తి లోడ్...

**800 మెగావాట్ల కు రీచ్**



జ్యోతి నగర్ ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. 800 మెగావాట్ల రెండవ యూనిట్లో శనివారం పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి జరిగింది. రాత్రి 9 గంటల21 నిమిషాలకు యూనిట్లో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, (రామగుండం %ఌ% తెలంగాణ)తో పాటు సంజీబ్ కుమార్ జనరల్ మేనేజర్ తెలంగాణ మేనేజర్లు సురేష్ (ప్రాజెక్ట్),సంతోష్ తివారీ మొత్తం ప్రాజెక్ట్ మరియు కమీషనింగ్ బృందాన్ని వారి అంకితభావం మరియు కష్టానికి ప్రశంసించారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో సఫలీకృతులయ్యారని అన్నారు. ఈ అద్భుతమైన సాధనతో, మొత్తం బృందం ఇప్పుడు శక్తివంతమైంది మరియు స్థిరీకరణ కార్యకలాపాలపై దృష్టి సారిస్తోంది మరియు యూనిట్ యొక్క ట్రయల్ ఆపరేషన్ వైపు ముందుకు సాగుతోంది. త్వరలోనే కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్ చేసే అవకాశం ఉంది.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న హరీష్ రావు

**మాజీ మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి భద్రాచలం కి వచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శనివారం నాడు భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మరో ఎమ్మెల్సీ వద్ది రాజ్ రవిచంద్ర భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు వెంకటరావు తో కలిసి రామాలయం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు కి దేవస్థానం ఈవో రమాదేవి నేతృత్వంలో ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని మూలమూర్తుల వద్ద హరీష్ రావు బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రామాలయ అభివృద్ధికి కేసీఆర్ మాస్టర్ ప్లాన్ రచించారని యాదాద్రి అనంతరం భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేయాలన్న ఎజెండా పెట్టుకున్నప్పటికీ సమయం భావం వల్ల అది సాధ్యపడలేదని అన్నారు. ఎన్నికల రావడంతో రామాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ కార్యరూపం దాల్చలేదని భవిష్యత్తులో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే భద్రాద్రి రామాలయ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం కరకట్ట తోపాటు మార్కెట్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే భద్రాచలం లో డియర్ పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్సీ తాత మధు నేతృత్వంలో కార్యకర్తలు శ్రమించి పనిచేసే వెంకటరావు గెలిపించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఏడు మండలాలను పోలవరానికి బలి చేసిన పాపం బిజెపి కాంగ్రెస్ పార్టీలదే...

- **భద్రాచలం ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెల్లం ని గెలిపించారు**
- **పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో తన్నీరు హరీష్ రావు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : రాష్ట్ర విభజన సమయంలో ఏడు మండలాలను పోలవరానికి బలి చేసిన పాపం కాంగ్రెస్ బిజెపి తగులుతుందని కరకట్ట ఎత్తు పెంచేందుకు కెసిఆర్ 39 కోట్లను మంజూరు చేస్తే ఆ పనులను చేపట్టకుండా మరోసారి భద్రాద్రి రామయ్య ను ముంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. శనివారం నాడు పార్లమెంటు ఎన్నికల సనాక సమావేశాలలో భాగంగా శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అధ్యక్షతన పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో జరిగిన భద్రాచలం నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిందని అధికారులకు వచ్చిన 50 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ మోసాని తెలంగాణ ప్రజలు గుర్తించారని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చావు నోట్లో తలపెట్టి కెసిఆర్ తెలంగాణ సాధించకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాలలో కెసిఆర్ అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేస్తుందని దానికి ప్రత్యక్ష నిదర్శనమే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తెల్లారి నుండే కరెంటు కోతలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఎంతో విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ పార్టీని గెలిపించారని అదే స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీని కట్టబెట్టాలని తద్వారా మహబూబాద్ పార్లమెంట్ మరోసారి గులాబీ జెండా వర్షం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక తెలంగాణ హక్కులను కేంద్రం చేతిలో పెడుతుందని కృష్ణ బోర్డుని కేంద్ర పరిధిలోకి అనుమతించటం అంటే రాష్ట్ర ప్రయోజనాన్ని తనకా పెట్టడమేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే పార్లమెంటులో బిఆర్ఎస్ ఎంపీలు మాత్రమే పోరాడుతారని స్పష్టం చేశారు.

### రేవంత్ అయ్య దిగివచ్చిన రాహుల్ ప్రధాని అవ్వడు..పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత

కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలతోనే ఇండియా కూటమిలో చీలికలు మొదలయ్యాయి అని రేవంత్ రెడ్డి కాదు కదా వాళ్ళ అయ్య దిగి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాని చేయటం సాధ్యపడే పని కాదని మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు మారుతి కవిత విమర్శించారు. తెలంగాణ హక్కుల కోసం ఢిల్లీ పెద్దలతో బిఆర్ఎస్ ఎంపీలు కొట్లాడుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం మోడీ అనుకూల నిర్ణయాలను చేస్తున్నారని ఆరోపించారు. శాసనసభ ఎన్నికలలో తెల్లం వెంకటరావుని ఆశీర్వదించిన భద్రాచలం నియోజకవర్గం ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించి మరోసారి పార్లమెంటుకి పంపించాలని కోరారు. భద్రాచల నియోజవర్గ అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని మాలోత్ కవిత హామీ ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశానికి భద్రాచలం ఎన్నికల ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు మరో ఎమ్మెల్సీ వద్దిరాజు రవిచంద్ర బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావుబిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ జడ్పిటిసి తెల్లం సీతమ్మ సాగి శ్రీనివాసరాజు అరికెల తిరుపతిరావు తో పాటు నియోజవర్గ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటరు లిస్ట్ అవక తవకలు సరి చేయాలి

- **బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని అనేక గ్రామాల్లో ఓటర్ లిస్ట్ లు తప్పుల తడకలుగా ఉన్నాయని క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఓటర్ జాబితాలు వాస్తవానికి ప్రతిబింబం లా ఉండేలా చూడాలని బీజేపీ కిసాన్ మొర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి చొప్పదండి మండల నాయబ్ తహశీల్దార్ కు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఎన్నో ఏళ్ల కింద చనిపోయిన వారి పేర్లు ఓటర్ లిస్ట్ లో కొనసాగడం విడ్డూరమని బి ఎల్ ఓ లు గానీ,వారిని పర్యవేక్షించే అధికారులు గానీ కార్యాలయాలకే పరిమితమై

కాగితాలు పూరించారు తప్పక్షేత్ర స్థాయిలో ఎక్కడా పరిశీలన జరపడం లేదని దీంతో నిరూపితం అవుతున్నదని ఆయన విమర్శించారు.వేరే గ్రామాల్లో నివాసం ఉంటు

అక్కడ ఓటర్ గా నమోదు చేయించుకున్న వారి పేర్లువివాహం ద్వారా ఇతర గ్రామాలకు వలస వెళ్లి అక్కడ ఓటర్ గా నమోదు అయిన వారి పేర్లు ఓటర్ లిస్ట్ ల లో ఉన్నాయని ఆయన వెల్లడించారు.క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి ఓటర్ లిస్ట్ లను సరి చేసి ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో భూపాల పట్నం ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెద్ది వీరేశం, సింగసాని రవి,మేకల రాములు, దుర్మట్ల గంగరాజు, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడే వైద్యులు దైవంతో సమానం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఫిబ్రవరి.03/ అక్షరం న్యూస్‌బీ ప్రాణాపాయ స్థితిలో వున్న వారికీ సైతం వైద్యం చేసి ప్రాణాలు కాపాడే వైద్యులు దైవంతో సమానమని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మహిళా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా కొత్వాల ఆధ్వర్యంలో మహిళా వైద్యులను సన్మానించారు. స్థానిక పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శిరీష తోపాటు మహిళా డాక్టర్లను శాలువా, బొకే లతో కొత్వాల సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కరోనా కాలంలో కూడా మహిళా డాక్టర్లు తమ ప్రాణాలు పణంగా పెట్టి, ఎటువంటి భయాందోళనలు చెందకుండా ఎంతో మంది ప్రాణాలు కాపాడారని కొత్వాల అన్నారు.

**డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన కొత్వాలను సన్మానించిన వైద్యులు, సిబ్బంది**

డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావును ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి బొకే లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ సరళ, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ లావణ్య, డాక్టర్ నిషి, డాక్టర్ హిమబిందు, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శాంతివర్ధన్, దారా చిరంజీవి, గండు భరత్, చారి, యాకుబ్, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన దంతోజుఏకాంబరం అనారోగ్యంతో ఇబ్బందులు ఇబ్బందులు పడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏకాంబరం కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు నరసింహ చారి చేతుల మీదుగా 5000 రూపాయలు ఏకాంబరం కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా యూనియన్ ప్రధానకార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ కార్పెంటర్ యూనియన్ తరపున అనేకమంది కార్పెంటర్ సభ్యులకు సహకారాలు అందిస్తున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా యూనియన్ సభ్యులకు ఎవరికైనా ఏ ఆపద వచ్చినా శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కార్పెంటర్ యూనియన్ లో ప్రతి సభ్యుడు సభ్యత్వం తీసుకోవాలని అంతే కాకుండా వెల్ఫేర్ బోర్డు ఇన్సూరెన్స్ రాయించుకోవాలని రాయించుకున్న వాళ్ళు రెన్యువల్ వాళ్ళు చేయిపించుకోవాలని కోరారు. అనంతరం అధ్యక్షులు %ూ%.మధుసూదన చారి మాట్లాడుతూ ఏకాంబరం కుటుంబ సభ్యులకు కార్పెంటర్ యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటాదని ఆయన వైద్య నిమిత్తం ఐదు వేల రూపాయలు సహాయం చేసిన వ్యక్తులు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇల్ల సత్యనారాయణ సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను కోశాధికారి కదర్ల రాము తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ లో చేరికలు



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ : హన్మకొండ లోని పశ్చిమ నియోజకవర్గం 5 వ డివిజన్ సుందరయ్య నగర్ నుండి స్థానిక డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ప్రజాభవన్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శిరబోయిన సారంగపాణి, శ్రియబోయిన కోమల, గోపాల్ రావు, హేమలత తదితరులు ఉన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలకు విసుగు చెంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేసుకోవాలి అని పార్టీ శ్రేణులను కోరాడు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, స్థానిక నాయకులు ఓబీసీ డిపార్ట్మెంట్ పశ్చిమ వైస్ ఛైర్మన్ శిరబోయిన సతీశ్, మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ప్రవేట్ లాడ్జిలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు...!



**ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి, ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు సేకరించాలి**

**అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలి**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 03 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఉన్నటువంటి వేములవాడ పట్టణంలో మహాశివరాత్రి జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, గదులను అద్దెకు తీసుకునే భక్తుల వివరాలను ఆధార్ కార్డు ఆధారంగా సేకరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో వేములవాడ రూరల్ సీఐ కృష్ణకుమార్, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించాలి టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి... ఎమ్మెల్యే రేవూరి



వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే లక్ష్యంతో పనులను పరిశీలించడం జరిగిందని పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నాడు.వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట్, సంగెం మండలం చింతలపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. యూనిట్ల వారిగా అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులు పరిశ్రమల నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను పరిశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆర్భాటంగా టెక్స్టైల్ పార్క్ నిర్మాణానికి భూమి పూజ చేసి ఏడేళ్లు గడిచిన పనులు మాత్రం నత్తనడకగా సాగాయని గత పాలకులు అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై చూపకపోవడం వల్ల ఎం ఓ యు చేసుకున్న కంపెనీలు సైతం పనులు పూర్తి చేయలేకపోయాయని అన్నాడు. ఎం ఓ యు చేసుకున్న కంపెనీలు తమ యూనిట్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు పని ఒత్తిడి ఉన్నట్లు వారు నా దృష్టికి తీసుకుని వచ్చారని ఉద్యోగ భద్రతతో పాటు తగిన వసతులు ఏర్పాటు చేయాలని వారి పని ఒత్తిడిని తగ్గించెలా యజమాన్యం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కంపెనీ నిర్వాహకులను కోరాడు.

## స్లాట్ దొరకక... సదరం అందకఇబ్బందుల్లో దివ్యాంగులు

- **తెల్లవారుజామునుంచే కేంద్రాలవద్దపడి గాపులు**
- **పింఛన్ కోసం నెలలకొద్దీ నిరీక్షణ**
- **స్పందించని సంబంధిత అధికారులు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో దివ్యాంగులను గుర్తించే సదరం స్లాట్ లు దొరకక దివ్యాంగులుమీసేవకేంద్రాలచుట్టూ తిరుగుతున్నారు సర్వర్ డౌన్ లాంటి సమ స్యలతో మీ సేవ కేంద్రాల్లో దివ్యాంగులు అ నేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు చుట్టుపక్క గ్రామాలకు చెందిన ప్రజలు తెల్లవారుజాము నుంచే మీ సేవ కేంద్రంవద్ద కు చేరుకొని తమపాదరక్షలను క్యూలోపెట్టి తమ సీరియల్ కోసం ఎరుచూస్తూకూర్చుం టున్నారు శనివారం మీ సేవ కేంద్రం వద్ద ఎ దురుచూసి విసిగిపోయిఆందోళనకుదిగిన వారిని గమనించిన మాజీ జెడ్పిటిసి షేక్ గ యాజుద్దిన్ వారి వద్దకు వెళ్లి వారిని సము దాయించారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకు ని వెళ్లి మండలాల వారీగా స్లాట్ బుకింగ్ సెంటర్ల ఏర్పాటుకుకృషి చేస్తాననిఅన్నారు.

# యువ కళా సాంస్కృతికోత్సవంలో గోల్డ్ మెడల్ పొందిన ఊర శివ



కొడకండ్ల, జనవరి03(అక్షరం న్యూస్):జనగామలోని చంపక్ హిల్స్ దగ్గర ఉన్నటువంటి న్యూ క్రియేషన్స్ స్కూల్ లో శనివారం రోజున మాత్రిదర్శన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ యువ సాంస్కృతి కోత్సవంలో కొడకండ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మరియు కళాశాలలో ఇంటర్ సిఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఊర శివ(17) పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.ఊర శివ ఇదివరకు తెలుగు యువ కళా సాంస్కృతి కోత్సవంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో మరియు జాతీయ స్థాయిలో పాల్గొన్న విషయం అందరికి విధితమే.

## ఘనంగా పాలకవర్గానికి వీడ్కోలు...

- పదవులు తాత్కాలికం..ప్రజాసేవలో ఎల్లవేళలా నిమగ్నం అవ్వాలి...
- ఎంపీపీ పద్మావతి రవినాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:-కురవి మండలంలోని నేరేడ పరిధిలో చీమ్లాతండా గ్రామపంచాయతీ లో శనివారం గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రజలు ప్రజా ప్రతినిధుల మధ్య ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురవి మండలం ఎంపీపీ పద్మావతి రవి నాయక్ హాజరై పాలకవర్గంలోని వార్డు సభ్యులందరికీ శాలువాలు మెమొంటోలతో అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు ఎల్లవేళలా ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరే పథకాలను పారదర్శకంగా మరియు జవాబుదారీతనంగా అందేలా ప్రజాప్రతినిధులు ఆదర్శవంతంగా నిలవాలని ఆయన అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో చీమ్లాతండ గ్రామపంచాయతీ ని అన్ని విధాల ప్రభుత్వం సమకూర్చిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలతో భాగస్వామ్యం ఏర్పరచుకొని గ్రామాభివృద్ధికి సహకారం అందించిన సర్పంచ్,ఉప సర్పంచ్ మిగిలిన పాలకవర్గానికి అభినందనలు తెలియజేస్తూ పదవులు ఉన్న లేకున్నా కూడా నిరంతరం ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం అహర్నిశలు కృషిచేసిన పెద్దిరెడ్డి రంగారెడ్డి గారి సేవలు వెలకట్టలేనివి అని ఆయన కొనియాడారు.ప్రతీ ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ తరాలకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రీతి గ్రామ మాజీ సర్పంచ్ భూక్య మంగీలాల్,ఉపసర్పంచ్ ధరావత్ వెంకన్న,వార్డు సభ్యులు రాధాకృష్ణ,అనిత వ్యాగ్యానాయక్,గన్న సింగనాయక్,బిచ్యా నాయక్,సంజీవ, యూత్ సబ్యులు వీలందర్,నెహ్రూ,రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

## మానసిక వ్యాధి తో ఉరివేసుకొని ఆత్మహత్య



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:

గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ కు చెందిన శ్రీపతి నరేష్ 37 వయసు మానసిక వ్యాధితో బాధపడుతూ శనివారం ఇంట్లో రేకుల షెడ్డు లోగల దూలానికి నైలాన్ చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడని గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ బి సమ్మయ్య తెలిపారు.శ్రీపతి నరేష్(37) సంవత్సరాలు తండ్రి మల్లయ్య గౌడ్ చంద్రశేఖర్ నగర్ గోదావరిఖని అతనికి పది సంవత్సరాల కిందట జోష్నతో వివాహం కాగా వారికి ఒక కొడుకు,కూతురు సంతానం కలరు నరేష్ గత రెండు సంవత్సరాల కిందట వరకు సింగరేణి కంపెనీలో ప్రైవేటు లేబర్గా పనిచేయుచున్నవారు గత రెండు సంవత్సరాల నుండి నరేష్ మానసిక వ్యాధితో బాధపడుతుంటే ఎర్రగడ్డ మెంటల్ కేర్ ఆస్పత్రి నందు చూపించు కుంటున్నాడు వాడుచున్నాడు గత కొన్ని రోజుల నుండి నరేష్ చనిపోతా చనిపోతా అని ఇంట్లో ఉండేవారు ఈరోజు ఇంట్లో ఎవరు లేని సమయంలో నరేష్ తన ఇంటి రేగుల షెడ్డులో గల దూలానికి నైలాన్ చీరతో ఉరివేసుకొని చనిపోయినాడని మృతుడు నరేష్ తండ్రి శ్రీపతి మల్లయ్య 70 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అరెంద విద్యార్థులకు ద్వితీయ స్థానం



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను జిల్లా కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ లో శనివారం నిర్వహించారు 14 మండలాల నుండి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అవగాహన కోసం ఈ టెస్ట్ ఎంత గానో ఉపయోగపడుతుంది అని కార్యక్రమ అతిథులు విద్యాశాఖ అధికారులు వి.హన్మంతు పియం షేక్ సురేంద్ర కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలోజనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏ నాగేశ్వర రావు కన్వీనర్ ఎన్.హరిప్రసాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కాను గంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహ స్వామి దర్శనం కొరకు వచ్చిన గిరిజన సాధు మహారాజులు

- కలి బాధలో బాపే కల్పవృక్ష నారసింహుని దర్శనం మా పూర్వజన్మ సుకృతం.
- మేడారం జాతరకి వెళ్లే ముందు పుడుపులు సమర్పిస్తున్న వైనం.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : గో గోవింద కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో ఉన్న శ్రీ కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తికి జగదాంబ మేడారం భద్రకాళి పూజారుల సంఘం తరపున స్వామివారికి అమ్మవార్లకు పూలు పండ్లు,పట్టు వస్త్రాలను మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి సమర్పించడం జరిగినది. ఎంతోమంది భక్తులు కల్పవృక్ష నారసింహామూర్తికి ముడుపులు కట్టుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నరసింహామూర్తికి జగదాంబ మేడారం గిరిజన పూజారులు స్వామివారికి పట్టు వస్త్రాలను, అమ్మవారికి చీర సారె ను తీసుకుని మేళతాళాలతో ఊరేగింపు గా రావడం చాలా ఆనందంగా ఉన్నదని ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేకమంది కల్పవృక్ష నరసింహాస్వామి దర్శనం కొరకు వస్తుంటారని అందులో భాగంగానే ఈరోజు పూజల సంఘం తరపున రావడం నృసింహ ఆజ్ఞగా భావిస్తున్నామని అన్నారు.అనేక ప్రాంతాల నుండి శివ శక్తులు మరియు సాధు మహారాజులు ఈ కార్యక్రమానికి రావడం తో కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం అంతా నృసింహాస్వామి నామంతో మారుమ్రోగిపోయింది.అలానే గిరిజన పూజారులు అమ్మవారికి ఒడిబియ్యం కట్టి వారి సాంప్రదాయంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. అంతేకాకుండా గ్రామాలలో అమ్మవార్లను పూజిస్తూ హైందవ ధర్మ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేస్తూ సమాజ సేవలో తరిస్తున్న గిరిజన పూజారులకు సమాజంలో ఆధారణ లేకుండా పోతుందని అటువంటి వారిని చేరదీసి నృసింహ సేవా వాహిని ద్వారా ముమ్ముందు ఆదరించి చేరదీసే ప్రయత్నంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహిస్తామని మందిరాలలో దూప దీప నైవేద్యముల కొరకు ఏదైనా ఇబ్బందిగా ఉన్నట్లయితే మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. అలానే ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి గిరిజన పూజారులను ఆలయ మర్యాదలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి సాధుమహారాజులు, గిరిజన పూజారుల సంఘం జాతీయ అధ్యక్షులు రాములు నాయక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రాజు స్వామి, డా.జానకమ్మ మాతాజీ, మరియు జగదాంబ మేడారం భద్రకాళీ పూజారుల సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ బర్డెన్ తొలగింపు కు సంబంధించి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్..



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:

సింగరేణి చైర్మెన్%a%మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్%a%ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి అన్ని ఏరియాల జియం లతో సింగరేణిలో ఉపరితల గనుల నుండి ఓవర్ బర్డెన్ తొలగింపు సంబంధించి అన్ని ఏరియాల జియం లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులకు సంబంధించి ఏరియాల వారీగా నిర్ధేశించిన ఓవర్ బర్డెన్ వెలికితీతకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది.ఉపరితల గనుల నుండి ఓవర్ బర్డెన్ తరలింపు పనులు వేగ వంతం చేయాటానికి తీసుకోవలసిన చర్యలు ఈ వర్షా కాలం లో ఓవర్ బర్డెన్ వెలికితీత కు సంబంధించిన పనులు,ఓవర్ బర్డెన్ తరలింపు సమయం లో పాటించవలసిన రక్షణ చర్యలు గురించి చర్చించారు. జీడికే ఓసీ 5 ఒపెన్ కాస్ట్ లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులకు సంబంధించిన కాంట్రాక్టర్స్ చేపడుతున్న మట్టి తరలింపు పనులను అడిగి తెలుసుకున్నారు. ఓ.బి రిమూవల్ మీదనే బొగ్గు వెలికితీత ఆదార పడి ఉంటుందని,ఉపరితల గనులలో ఓ.బి రిమూవల్ కాంట్రాక్టర్స్ కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. ఓ.బి రిమూవల్ సమయంలో తగిన రక్షణ ను పాటిస్తూ పనులను నిర్వహించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫేరెన్స్ లో ఆర్.జి1జిఎం చింతల శ్రీనివాస్,ఒసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేకర్,ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పి.సి.పటేల్ కంపెని మేనేజర్ మనిష్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవం




కొడకండ్ల,జనవరి03(అక్షరం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ సమగ్ర శిక్షణా ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ మండలస్థాయి ప్రజ్ఞోత్సవం-2024 కొడకండ్ల మండల విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల కార్యక్రమానికి మండల నోడల్ అధికారిని గ్రేస్ కెజియారాణి అధ్యక్షతన స్థానిక ప్రాథమిక పాఠశాల కొడకండ్లలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా విద్యా శాఖాధికారి కె.రాము, మానిటరింగ్ అధికారి శ్రీనివాస్,జిల్లా డిసీఈబి సెక్రటరి విచ్చేసి ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కె.రాముమాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో దాగివున్న సృజనాత్మ కతను వెలికితీయడం చాలా ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమం లో విద్యార్థులు చాలా సంతోషంగా పాల్గొంటున్నారని, గెలుపొందిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మొండ్రాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రజియాబేగం,ఎఫ్ఎల్ఎన్ ఆర్పిలు అందె సుధాకర్,ఆర్.అనిల్,పి. ఉమేష్,ఎస్.సంధ్యారాణి,ఆర్.ప్రవీణ్,సహొదర్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై యూ-టర్న్ ఏర్పాటు చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 3: హైదరాబాద్-భూపాలపట్నం (163) జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్-స్టేషన్ ఎదురుగా మండల ప్రజల సౌకర్యార్థం యూ-టర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల జేఏసీ ఆధ్వర్యంలో శ నివారం హైదరాబాద్లోని బిజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజేపి రాష్ట్ర నాయకుడు కిషన్ రెడ్డిని కలిసి ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి సమస్యపై వివరించి యూ-టర్న్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కేవిఎల్ఎన్ రెడ్డి, పడకంటి రవీందర్, బెలిదె నాగన్న,ద్యావర రాజు, వల్లాల వెంకటేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## రాజారాం పేట సొసైటీ డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ లోకి...



తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరిక..

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం : నేలకొండపల్లి మండలం రాజారాంపేట సొసైటీకి చెందిన డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో శనివారం హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.నాయకులు ఈవూరి శ్రీనివాస రెడ్డి, కనమర్లపూడి రాము, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత మల్లు నందినిని కలిసిన సైదులు నాయక్...



ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ సైదులు నాయక్ కలిశారు. శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. గాంధీభవన్లో ఆమె ఖమ్మం పార్లమెంట్ టికెట్ ను ఆశిస్తున్న నేపథ్యంలో దరఖాస్తు చేసుకునేందుకు అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సైదులు నాయక్ ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా ఉందని, కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## టిజిఎల్ఏ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:** తెలంగాణ గెజిటెడ్ లెక్చ రర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివా రంఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కా ర్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ హే మచందర్ చేతుల మీదుగా డిజిఎల్ ఎ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీని యర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి జూనియర్ అసిస్టెంటు అహ్మద్ హుస్సేన్ ఖాదయ్య రికార్డ్ అసిస్టెంట్ లు ఎండి ఆరిఫ్ సిహెచ్. హరీష్ కుమార్ తదితరులు కళాశాలకు చెందిన అధ్యాపకులు రమేష్ రాములు సాయిలు నాగయ్య సాయిలు గౌతమి రాధ జ్యోతి సునీత అనూష పాల్గొన్నారు

## నూతన సిఐ కి డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి సిఐగా నూతనం గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ నాయక్ ను శనివారం ఎల్లారెడ్డి డ్రైవర్స్ వెల్ఫేర్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు షేక్ ముక్రం అలి పోలీస్ స్టేషన్ లో ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స న్మానించి పూలమాలవేసి శుభాకాంక్షలు తె లిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తయ్యబ్ ముబీన్ అశోక్ రహీం యాకూబ్ యూనుస్ సయ్యద్ బాసిధ్ పవన్ సాబీర్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ కమిటీ చైర్మన్‌గా వనమ రామచంద్రరావు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల నూతన కమిటీ అధ్యక్షునిగా వనమ రామచంద్రరావును శనివారం ఏర్పాటు చేసిన మందిరం జనరల్ బాడీ మీటింగ్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాజీ జెడ్పిటిసి గంటా వెంకటరమణారెడ్డిని, ఉపాధ్యక్షులుగా కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముప్పిడి రవీందర్, సహాయ కార్యదర్శిగా కొరుకొప్పుల తులసి రామ్, ట్రెజరర్ గా ఎలిశెట్టి విశ్వేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులుగా ఆర్ జి 3 జిఎం సుధాకర్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్ వెంకటరమణ, ఆరెల్లి దేవక్క, తోట చంద్రయ్య, కె.వి అనిల్ కుమార్, చిందం మహేష్, కొప్పుల గణపతి, కొట్టే సందీప్, తీగల స్వప్న, దర్మల సంపత్ లను ఎన్నుకోనారు..

## పార్లమెంట్‌లో బీసీ బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి

### - బీసీవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు: అరవింద్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:** పార్లమెంట్ లోబీసీ బిల్లు ను వెంటనేప్రవేశపెట్టాలని బీసీవిద్యార్థిసం ఘం జిల్లా అధ్యక్షుడు అరవింద్ అన్నారు శనివారం కామారెడ్డిజిల్లా కేంద్రంలో ఏర్పా టుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూకేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ బి ల్లును ప్రవేశపెట్టి, జనగణనలో కులగనన చేపట్టాలని,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశా రు.అదే విధంగా ఫిబ్రవరి 5 6 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ధర్నా నిర్వ హించనున్నట్లు తెలిపారు, బిసి బిల్లు కోసం గత45 సంవత్సరాలుగా ఆర్ కృష్ణయ్య ఆ ధ్వర్యంలో బీసీలు అనేక విధాలుగా పోరా టాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వాలు పట్టిం చుకోవడం లేదని ఆయన ఆరోపించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి జనగణన చేపట్టిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు చలోఢిల్లీ కార్యక్రమానికి బీసీలం దరూ ఏకమై ఢిల్లీకి భారీగా తరలి వచ్చి ధ ర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అ ధ్యక్షులు చింతల శంకర్, జిల్లా సోషల్ మీ డియా రాజేందర్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి శ్రవణ్ కుమార్ గౌడ్, వివిధ మండ లాల నాయకులు మహేందర్ సంగ గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావుకు వేద పండితుల ఆశీర్వాదం



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్:** వేదమంత్రాలతో గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావుని ఘనంగా వేద పండితులు ఆశీర్వచనాలు తెలిపారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారిని ఘనంగా శాలువాలతో సత్కరించి అర్చకులు ఆశీర్వచనాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కందుకూరి ఈశ్వర చార్యులు, ప్రధాన కార్యదర్శి కోటగిరి వేణు మాధవ చారి, కోశాధికారి నాగులమల్యాల వీర చారి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ చార్యు లు మరియు స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రకాష్ రావు,మరియు తదితర నాయకులు పాల్గొన్నారు..

# వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రం

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు




**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /ఫిబ్రవరి 3 అక్షర న్యూస్/2024:** 25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు.కేంద్ర బడ్జెటుకు నిరసనగా శుక్రవారం నర్సంపేట అమరవీరుల స్మారక స్తూపం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. పియం కిసాన్ నిధి కింద 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6,000ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారు. దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమేపంపిణీజరుగుతున్నదని అన్నారు. సన్న%--%చిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఫసల్‌భీమా 4 కోట్ల మందికిఉపయోగపడుతున్నదని ప్రకటించారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్‌బీమాక్లైంలువస్తున్నాయి. అవి కూడా జరిగిన నష్టంలో 25 శాతానికి మించడం లేదు. ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు అర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్‌భీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటకు వచ్చాయి అన్నారు. దేశవ్యాప్తంగా 1361 మండీ (మార్కెట్‌లలో) 3 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు, అలాగే మొత్తం దేశంలో వ్యవసాయోత్పత్తుల మార్కెట్ 18 లక్షల కోట్లకు చేరి, కనీస మద్దతు ధరలు రైతులకు లభిస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారు. ఇది ముమ్మాటికి రైతులను భ్రమలకు గురిచేసే ప్రకటన మాత్రమేనని విమర్శించారు. 18 లక్షల కోట్ల వ్యాపారంలో కనీస మద్దతు ధర లభించక రైతులు ఏటా 4 లక్షల కోట్లకు నష్టపోతున్నట్లు ఆర్థిక వేత్తలు తెలియజేశారు. నానో యూరియా ద్వారా ఎరువుల బ్లాక్ మార్కెట్ ఆగిపోయిందని, నానో డిఏపిని తెస్తామని బడ్జెట్‌లో చెప్పారు. ఇప్పటికీ దేశానికి అవసరమైన ఎరువులలో 60 శాతం ఎరువులతోపాటు 100 శాతం పొటాష్‌ను ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకుంటున్నాం. డాలర్ విలువతో పోటీ పడి రూపాయి విలువ తగ్గడంతో ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయి. ఒకవైపున ఎరువుల ధరలు పెరిగిపోతుండగా 2022%--%23లో రూ.2,54,841 కోట్లు సబ్సిడీ ఇవ్వగా, 2024%--%25 బడ్జెట్‌లో రూ.1,68,130 కోట్లకు తగ్గించారు. లక్ష కోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని కేంద్రం చెప్పడం హాశ్యాస్పదమని విమర్శించారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత ఆహార పథకాన్ని అమలు జరిపే ప్రభుత్వం ఆహార ధాన్యాల ఉత్పత్తిని విస్తృతంగా పెంచాలి. కానీ, ఆహార సబ్సిడీల కొరత, ఉపాధిహామి పథకం కోతతో పాటు వ్యవసాయ ఎగుమతి%--%దిగుమతుల వ్యాపారాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ఉపకరణాల ధరలు పెరిగి వ్యవసాయోత్పత్తుల ధరల తగ్గిపోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశించినట్లు 18 శాతం పంట రుణాలు, 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు. బడ్జెట్‌లో మార్కెట్ జోక్యం పథకం కింద కేటాయింపులే లేవు. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల నివారణకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చూపలేదు.

దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ, వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమార స్వామి,అక్కపెల్లి సుధాకర్, గొర్రె సంజీవరెడ్డి, గట్ల నర్సింహ్మా రాములు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు సేఫ్టీ మోకు మోపేడ్‌లు పంపిణీ చేయాలి

### - మోకుదెబ్బనాయకులు రమేష్ గౌడ్ డిమాండ్



**నర్సంపేట / వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్:** గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి సేఫ్టీ మోకు, మోపేడ్ లు పంపిణీ చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం లోని రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు వాగ్దానం చేసిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మేనిపెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు అమలుకు వెంటనే జీ.ఓ. జారీ చేయాలని పేర్కొన్నారు. తాటి చెట్ల పై నుంచి ప్రమాద వషాత్తు పడిన గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు హాస్పిటల్ ఖర్చులు, ఎక్స్ గ్రేషియా గత నాలుగు నెలలుగా ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణా కల్లు గీత కార్పొరేషన్ కు నూతన చైర్మన్, పూర్తి స్థాయి కమిటీని నియమించాలని, గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ఎక్స్ గ్రేషియా చెల్లింపులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయా లని, ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం సర్వాపురం సీనియర్ గౌడ సంఘం నాయకులు కొండి రాము గౌడ్ ను జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచారం కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శీలం వీరన్న గౌడ్, దొంతి సంతోష్ గౌడ్,బుడిగె మల్లేష్ గౌడ్ , ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ కార్యదర్శి కల్లెపు వెంకట్ గౌడ్, మండలం అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, మండ రవి గౌడ్, దొమ్మటి శ్రీనివాస్ గౌడ్, బూరుగు పెద్ద కట్టయ్య గౌడ్, సట్ల సంతోష్ గౌడ్, నాతి వెంకట్ గౌడ్, నాతి శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌ఆర్‌టిసి నర్సంపేట డిపో అద్దె బస్ డ్రైవర్ల వేతనాలు పెంపు

### - యాజమాన్య కార్మిక వర్గం మధ్య కుదిరిన ఒప్పందం
### - కృతజ్ఞతలు తెలిపిన బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్ :** నర్సంపేట డిపోలో పనిచేస్తున్న టీఎస్ ఆర్టీసీ హైయిర్ బస్ నడుపుతున్న డ్రైవర్లు, క్లీనర్ల వేతన గడువు డిసెంబర్ 31 2023 తో ముగిసినందున నూతన వేతన అగ్రిమెంటు చేయాలని యాజమాన్యాలకు నోటీస్ ఇచ్చిన పిదప ఆర్టీసీ హైర్ బస్ యాజమాన్య యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ఆధ్వర్యంలో యాజమాన్య, కార్మిక సంఘం ప్రతినిధులు మధ్య చర్చలు జరిగి సఫలీకృతం కావడం జరిగింది. ఎక్స్ప్రెస్ డ్రైవర్ కు 15000 నుండి 18 వేల రూపాయల వరకు, ఆర్డినరీ బస్ డ్రైవర్ కు 13500 నుండి 16 వేల వరకు, క్లీనర్ కు ఒక బస్సుకు 3700 నుండి 4100 వరకు, టెంపరరీ డ్రైవర్లకు ఎక్స్ ప్రెస్ కు రోజుకి 1200, ఆర్డినరీకి రోజుకు 1100 రూపాయలు ఇవ్వాలని, కార్మికునికి ప్రతినెల 10వ తారీఖు లోపు వేతనం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ పెరిగిన వేతనం డిసెంబర్ 31, 2025 సంవత్సరం వరకు అమలులో ఉండును. ఈ కార్యక్రమంలో యాజమాన్యాల ప్రతినిధులు లిరాష్ట్ర గౌరవాధ్యక్షులు లక్కం ప్రభాకర్ సదానందం, వినయ్ రెడ్డి, రంగయ్య దినేష్ కార్మిక ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, డిపో అధ్యక్షుడు మురళి, కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కోశాధికారి రాజు, నాయకులు శ్రీను, శ్రీకాంత్, అశోక్, వెంకటస్వామిలి, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలను మాట్లాడే అవకాశం దక్కింది






### - ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సీతారామయ్య వెల్లడి.
### - రామగుండం రైల్వే స్టేషన్ లో సీతారామయ్య కు ఘనంగా స్వాగతం పలికిన ఏఐటియుసి శ్రేణులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:**దదేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కి దక్కిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసిఅధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.శుక్రవారం రామగుండం రైల్వే స్టేషన్ లో సీతారామయ్య కు ఘనంగా స్వాగతం పలికిన ఏఐటియుసి శ్రేణులు అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి1న ఝార?ండ్ లో జరిగిన ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అధ్యక్షులు గా నన్ను ఎన్నుకున్నారని,ఇది సింగరేణి కార్మికుల విజయమని ఆయన పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియుసి అనుబంధ ట్రేడ్ యూనియన్ ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ పని చేస్తుందని,ఇందులో కోల్ ఇండియా పరిది లోని ఎనిమిది కంపెనీలు, సింగరేణి కాలరీస్ ఉందని,ఇట్టి సమావేశంలో పాల్గొన్న సభ్యులు సింగరేణిలో గుర్తింపు సంఘంగాఏఐటియుసి విజయం సాధించిన సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు అభినందనలు తెలిపారని,దీని వల్ల దేశ వ్యాప్తంగా ఏఐటియుసి యూనియన్ కు గౌరవం లభించిందని ఆయన తెలిపారు.ముఖ్యంగా కోల్ ఇండియా యాజమాన్యం తో దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికుల సమస్యలను మాట్లాడే అవకాశం ఏర్పడిందిని ఆయన అన్నారు.గతంలో వేజ్ బోర్డు సమావేశాల్లో మన యూనియన్ కు ప్రాతినిధ్యం ఉందని, ప్రస్తుతం సింగరేణి తో పాటు కోల్ ఇండియా చైర్మన్ తో వివిధ సమస్యల పరిష్కారం కోసం చర్చించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా కోల్ ఇండియా లో కాంట్రాక్టు కార్మికుల కు హైపర్ కమిటీ వేతనాలు అమలు చేస్తే సింగరేణి లో అమలు కావడం లేదని, పెన్షన్ సమస్యలు, సిపిఆర్ఎంఎస్ కు సంబంధించిన సమస్యలు, సేఫ్టీ కి సంబంధించిన సమస్యలు, అదనపు క్వార్టర్స్ కార్మికుల కు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుని హెూదా లో పని చేయడం జరుగుతుందని,ఈ పదవి వల్ల నాకు మరిన్ని బాధ్యతలు పెరిగాయని,కార్మిక వర్గం కోసం నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఆయన అన్నారు. ముందుగా రాంచీ నుంచి రామగుండం రైల్వే స్టేషన్ లో దిగిన సీతారామయ్య ను గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు పూలగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, మిట్ట శంకర్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, సంపత్, దొంత సాయన్న, బలుసు రవి,తాని రాజబాబు,వొన్నాల లక్ష్మి నారాయణ,ఉప్పులేటి తిరుపతి, పెరుమాండ్ల రమేష్ గౌడ్,దాసరి శ్రీనివాస్, ఏ. రాజు, ఆరెల్లి రాజేశ్వరరావు, సిర్ర మల్లికార్జున్, చెప్యాల భాస్కర్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు,పాఠశాల కమిటీ సభ్యులకు ఘన సన్మానం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం అధ్యక్షతన ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది. పదవి కాలం ముగిసిన ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ శిరం చెట్టి కోమలతను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-అప్షన్ మెంబర్ వేగులపు మల్లయ్య గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్టుల పంపిణీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేటలో స్థానిక డప్పు కళాకారులకు జై భీమ్ నాయకులు కల్వల రమేష్ కుమ్మరి నరేష్ లు శనివారం టీషర్టులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి శివ సుద్దాల కుమార్, కుమ్మరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు రామగిరి మండల కార్యాలయంలో శనివారం నాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తద్వారా స్వామి తమ జిల్లా కార్యవర్గంతో కలిసి కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు సంఘం బలోపేతానికి సహకరించాలన్నారు.నాయకులు కార్మికుల సమస్యలకు తెలుసుకొని పరిష్కరించి వారికి చేయూతనందించాలన్నాడు.కార్మికులందరూ తనను ప్రోత్సహించి ముందుకు నడిపించిన ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, కోశాధికారి ఎస్కే షరీఫ్, సెక్రెటరీ కుమ్మం లక్ష్మీనారాయణ, పల్లెర్ల మల్లేశం, ఇటికాల సుధాకర్ ,శంకర్, శీను ,పెద్దపల్లి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, కుక్క మల్లేష్, కార్మికులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరురాలకి ఘనంగా నివాళి..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం మల్లారంలో సిపిఎం పార్టీ సభ్యుడు మూకర బూషయ్య తల్లి మూకర వెంకమ్మ 90 సం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఎస్వి రాఘవులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## వైరా లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** చింతకాని మండలం నేరేడు గ్రామంలో వైరా లయన్స్ కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి పరీక్షల నిర్వహించి, 15 మందికి కంటి ఆపరేషన్ అవసరమని తెలిపారు. నేరడ గ్రామ ప్రజలందరూ పేదలకు, వృద్ధులకు ఉచిత వైద్యం అందిస్తున్న వైరా కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణకి వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడు గ్రామ సర్పంచ్ గోరుము ఈశ్వరమ్మ, కార్యదర్శి మురళి, డాక్టర్ రవిచంద్ర, వైరా కంటి ఆస్పత్రి నిర్వాహకులు లయన్ ఉంద్రు శామ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### - వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**మెదక్ బ్యూరో, రేగోడ్, ఫిబ్రవరి 02(అక్షరం న్యూస్):** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని, గ్రామాల అభివృద్ధి వల్ల ప్రజల జీవితాలలో మార్పులు వస్తాయనీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. స్థానిక మెదక్ జిల్లా లోని రేగొడ్ మండలం, టీ లింగంపల్లి,మర్పల్లి, ఆర్ ఇటిక్యాల ,జగిర్యల లలో ప్రజలతో ,దళిత కాలనిల లో తిరుగుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మట్లాడుతూ రేగొడు మండలాల్లోని వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు అయినా త్రాగునీరు,మురుగు నీటి కాల్వలు ,సీసీ రోడ్స్,ఇతర గ్రామాలలో భావనల నిర్మణాల కోసం 175 లక్షల రూపాయలతో వివిధ నిర్మాణాలకు శంఖు స్థాపన చేశారు.దళిత కాలనీలలో తిరుగుతూ సమస్యలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దళితుల కాలనీలలో త్రాగునీరు,మురికి కాలువ లు, విద్యుత్ స్తంభాల ల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ధరణి తీసివేసిన తర్వాత భూమి సమస్యలు తీర్చి ,భూమి పై హక్కులు కల్పిస్తామని చెప్పారు.

**ఆడ పిల్లలకు ఆర్థిక సహాయం..**

రేగొడు మండల కేంద్రం లో దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశం లో రమేష్ అని వ్యక్తి తనకు బార్య చనిపోయిందని , ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ,గత ప్రభుత్వం లో %జవీ% రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేస్తే రాలేదని ,మంత్రి కి మొరపెట్టుకున్నాడు.మంత్రి దామోదర రాజనర్సింహ మానవతా దృక్పథంతో ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కోరికీ 50 వేల చొప్పున ఇద్దరికి లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తానని మానవతా దృక్పథంతో హామీ ఇచ్చారు. ఇద్దరు ఆడపిల్లల తండ్రి రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.

**ఆడపిల్లలకు చదువు ఆయుధం..**

మెదక్ మండల రేగొడు లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం , మోడల్ స్కూల్,కళాశాలలో జరిగిన సమావేశం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఆయుధం అన్నారు.చదువు తో సంస్కారం అలవడుతుందన్నరు.మంచి నడవడి ,మంచి ఆలోచనలు చదువు ముఖ్యం అన్నారు.చదువుకొని సమాజం లో బాధ్యత గా ఉండాలన్నారు. ప్రశ్నిచడం అనేది చదువు వల్ల వస్తుందన్నారు. మాతృ భాషలో ప్రేమతో ఉండాలన్నారు. ఇతర భాషలను గౌరవించాలని ,సబ్జెక్ట్ ల పై పట్టు సాధించాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో మౌలిక సదుపాయాల కొసం 85 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డీఈఓ రాధా కిషన్,మెదక్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ , జెడ్పిటిసి యాదగిరి, స్థానిక ప్రజాప్రతినిధులు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.







# జీడికే 11వ గనిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:** ఆర్ జి-1,జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు,డివై సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం జీడీకే11గని లో ఉద్యోగులకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు.సింగరేణి హెల్త్ ఆఫీసర్ సుమన్ పాల్గొని ఉద్యోగులకు కాన్సర్లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా నయం కానీ పుండ్లపై, గడ్డలు వాపు,పరిమాణం పెరగడం,అధిక రక్త స్రవం ఉంటే డాక్టర్లు ను సంప్రదించి వైద్యం పొందాలని కోరారు.పొగతాగడం మానుకోవాలనీ,నిత్యం వ్యాయామం చేయాలనీ,గుట్కాలు తినడం,మద్యం సేవించడం మానుకోవాలని సూచించారు.ఆకుకూరలు తినాలని తెలిపారు.ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జి .రవీందర్ సీనియర్ పిఓ,ఎం.సంపత్ పిట్ సెక్రటరీ,ఇతర అధికారులు, సూపర్వైసర్లు,టెక్నీషియన్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలు మరువలేనివి: సండ్ర





### - సర్పంచులను సన్మానించిన..మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోనిశ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం లో శనివారం జరిగిన తల్లాడ మండల సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యగ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తల్లాడ మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులను వారి పదవీకాలం ముగియడంతో సర్పంచ్ లను పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. షీల్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన సేవలు అభినందనీయమన్నారు. గ్రామాల్లో ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు, బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్, జడ్పీటీసీ దిరిసాల ప్రమీల, సర్పంచ్ దుగ్గిదేవర సామ్రాజ్యం, మండల కో.ఆప్షన్ సభ్యుడు ఎస్ కె. ఈసుబ్,జోనల్ చైర్మన్స్ దిరిసాల దాసురావు, బద్ధం కోటి రెడ్డి, కేతినేని చలపతి రావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరు. వీరక్రిష్ణ, సోసైటీ చైర్మన్ తూము. వీరభద్రం, సర్పంచ్లు తూము. శ్రీనివాసరావు, జొన్నలగడ్డ. కిరణ్ బాబు, అయిలూరి. లక్ష్మి,శీలం. కోటరెడ్డి,వనిగండ్ల. అలేఖ్య, వరపర్ల. ఉమ, బద్ధం. నిర్మల, కోసూరు. వెంకట నరసింహారావు, షేక్. షాధిక,ఉపసర్పంచ్ వజ్రాల. రామిరెడ్డి,గుండ్ల. వెంకటి, దొబ్బల. నరేష్,మాజీ సర్పంచ్లు మువ్వా. మురళి, శెట్టిపల్లి. లక్ష్మణ్ రావు, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,ఎంపీటీసీ ఆధురి. వెంకటేశ్వర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం బీఆర్ఎస్ సమావేశంలో నిరసనలు

### -వనమా రాఘవ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ఎంపీ నామ ఎదుట నిరసనకు దిగిన కార్యకర్తలు..



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.03/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ ఎల్.ఐ.సి పక్కన గల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం (తెలంగాణ భవన్) లో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ముఖ్య అతిథిలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ నామా నాగేశ్వరరావు , మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు వనమా సస్పెన్షన్ ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఎన్నికల్లో వనమా రాఘవ ను పార్టీ పక్కన పెట్టడంతో నే ఎమ్మెల్యే వనమా ఓటమి పాలయ్యారని తక్షణం సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే




**- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తను చిన్నప్పుడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు పౌష్టిక ఆహారం అందేలా చూస్తామన్నారు. నూతన భవనాన్ని నిర్మించి ఆదర్శవంతమైన పాఠశాల గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జెన్కో విద్యుత్ కర్మాగారం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ కార్పొరేటర్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## విదేశీ యానం నుంచి తిరిగి వచ్చిన సురేందర్ గౌడ్‌ను సన్మానించిన గౌడ సంఘం



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 3 పెద్ద పల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి మాజీ ఉద్యోగి టి సురేందర్ గౌడ్ ఇటీవల కెనడాలో 8 నెలలు పర్యటించి వచ్చిన సందర్భంగా ఎన్టిపిసి గౌడ్ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ శ్రీ ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, తాదూరి రాజయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర నర్సయ్య గౌడ్, చట్ల కనకయ్య గౌడ్ , మూల లక్ష్మయ్య గౌడ్, ఆరెల్లి వీరమల్లు గౌడ్ లు కలిసి ఘనంగా సన్మానించినారు. అనంతరం సురేందర్ గౌడ్ కెనడా విశేషాలు వివరించారు అందరికీ ధన్యవాదములు తెలిపారు..

## లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గోపాల్‌రావు జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ



జ్యోతి నగర్ ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షుడు సంధినేని గోపాలరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని శనివారం సంతలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. లయన్స్ క్లబ్ కు చెందిన వీల్స్ ఆన్ మీ వాహనంపై వారసంతలోకి వచ్చిన పేదవారికి అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షుడు గోపాల్ రావు రవి కిరణ్ రమణారావు మడతనపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు...




**- ప్రభుత్వ రంగంలో వైద్యం సేవలను పెంచాలి: వై విక్రమ్**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** విద్య, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సంఘం భారీగా పెంచాలని , రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బివికె) ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ఈనెల ముఖ్య అతిథి డాక్టర్లు ప్రముఖ వైద్యులుగా శీలం పుల్లారెడ్డి, బుగ్గవీటి గౌతమ్ రోగులను పరీక్షించి ఉచితం మందులు అందజేశారు

.ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్,డాక్టర్ పి సుబ్బారావు , డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు.నాయకులు వై.శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎం .సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , నర్రా రమేష్, అరుణ , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా..

**- ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీలో బాణోత్ మదన్ లాల్**



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బీఆర్ యస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ,వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు .శనివారం వైరా మున్సిపాలిటీలో 1,13 వార్డు లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు సంబంధించి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను బాణోత్ మదన్ లాల్ అందజేశారు .ఇంటికి వెళ్ళి నేరుగా వారికి మదన్ లాల్ చెక్కులు అందజేశారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎలాంటి ఆందోళన గురి కావద్దని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ,నాతో పాటు రాష్ట్ర పార్టీ కూడా మీకు నిత్యం అండగా ఉంటుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేసి ముందుకు సాగాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి వాటిని అమలు చేసే విధంగా ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, 1 వార్డు కౌన్సిలర్ మరికంటి డేడి కుమారి శివ,లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,మట్టూరి క్రిష్ణ రావు ,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, మాదినేని ప్రసాద్,కొత్తా వెంకటేశ్వరరావు,బొడపాతుల బాబు,మేదరమెట్ల రాము,భూమత క్రిష్ణ మూర్తి,అప్పాం సురేష్,ఏదునూరి శ్రీనివాస్ రావు, మరికంటి శివ,దొంతేబోయన గోపి,కామినేని శ్రీనివాస్ రావు,అదురి ప్రేమ్ కుమార్, వల్లేపు రామ,చింతపల్లి బుజ్జి,చర్లపల్లి రవీందర్,వర్ల ప్రమేద్,ముల దుర్గాప్రసాద్,నూకల వాసు, మాదినేని లక్ష్మణ్,రంగ సత్యనారాయణ,పుప్పల అనంతమయ్య,నందిగామ మనోహర్,అప్పం రమేష్,యంత్రతి గోపాలరావు,వాసు నల్లమొతు లక్ష్మి నారాయణ, ఎలియ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాస్ దరఖాస్తు



**- మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అనుచరుడు అసంపల్లి శ్రీనివాస్ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తారనే ప్రచారం**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రముఖ బిల్డర్, రియాల్టర్, వ్యాపారవేత్త, సినీ నిర్మాత, మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఆసంపల్లి శ్రీనివాస్ అనుచరుడు కావడంతో ఈచర్చకు బలం చేకూరుతుంది. దళిత సంఘాల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న ఆసంపల్లి శ్రీనివాస్ కు, సౌమ్యుడిగా,వివాదాస్పదరహితుడు అనే మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పలువురు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేశాడు అసంపల్లి శ్రీనివాస్. సినీ నిర్మాతగా, బిల్డర్ గా, రియల్టర్ గా, మైత్రి రిసార్ట్స్ అధినేతగా చాలామందితో శ్రీనివాస్ కు సత్సంబంధాలు పరిచయాలు ఉన్నాయి. తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆసంపల్లి శ్రీనివాస్ ఎందరో పేద కళాకారులకు ఆర్థికంగా సహాయం అందజేసి ఆదుకున్నారు.పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఆసంపల్లి శ్రీనివాస్ కు మంచి పరిచయాలు అన్ని వర్గాల వారితో అవినాభావ సంబంధాలు ఉన్నాయి.ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబుకు ఈయన ప్రియ శిష్యుడు ఆసంపల్లిని పెద్దపల్లి ఎంపీ బరిలో దించితే పెద్దపల్లిలో కాంగ్రెస్ గెలుపు సునాయసమవుతుందనే చర్చ మొదలైంది. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఈ మేరకు ఆసంపల్లి శ్రీనివాస్ పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు.

# ఉత్తమ సర్పంచ్‌గా మమత సేవలు ఆమోఘం...




**- ఐదేళ్లు అహర్నిశలు అభివృద్ధి చేసి గ్రామస్తుల మన్నలను పొందిన సర్పంచ్...**

**- అన్నారుగూడెం ఆత్మీయ సభలో మండల అధికారులు ప్రసంశలు..**

**- సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ రావు దంపతులకు ఘన వీడ్కోలు..**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోనే అన్నారుగూడెం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్ది, సర్పంచ్ మారెళ్ళ మమత గ్రామస్తులందరి మన్నలను పొందారని పంచాయతీ రాజ్ ఏఈ అశోక్, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ అన్నారు. శనివారం అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సభ గ్రామ సెక్రెటరీ పీ. వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, రైతు వేదిక, నర్సరీ, డంపింగ్ యార్డ్, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలను కోట్లాది రూపాయలతో చేశారని గుర్తు చేశారు. జిల్లాలోనే గ్రామపంచాయతీ భవనాన్ని అన్ని హంగులతో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దారన్నారు. ఆమె పనితనానికి గ్రామంలో ఉన్న వసతులే తార్కానమన్నారు. అధికారులను, గ్రామపంచాయతీ సిబ్బందిని నొప్పించకుండా ప్రజలందరి సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. సేవా కార్యక్రమాలు అంకితభావంతో పనిచేసిన ఆమె సేవలను పలువురు అధికారులు కొనియాడారు.

**అధికారులు, పాలకవర్గ సహకారంతో అభివృద్ధి చేశా..: ఆత్మీయ వీడ్కోలు సభలో సర్పంచ్ మారెళ్ళ మమత..**

గ్రామ పంచాయతీని అధికారులు, పాలకవర్గసభ్యులు, ప్రజల సహకారం తోనే అభివృద్ధి చేశారని సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. ఎవరెన్ని ఆటుపోట్లు సృష్టించినప్పటికీ వాటన్నిటిని ఎదుర్కొని గ్రామాభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు శ్రమించానన్నారు. రైతువేదిక వేరే గ్రామాలకు తరలిపోతుంటే తమ విలువైన సొంతభూమిని గ్రామ ప్రజల కోసం అందించామన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాటు తన ప్రస్థానంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు దంపతులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అదేవిధంగా ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, ఎంపిటిసి విజయమ్మలను సన్మానించి సత్కరించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, వార్డు మెంబర్లు, పాలక వర్గ సిబ్బంది అందరూ ఆమెను పూలమాలలతో సన్మానించి ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సరోజినీ, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, సెక్రెటరీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తప్పవు ...

**- ఏడూళ్ళ బయ్యారం ఎస్సై టి. వెంకటప్పయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక,ఫిబ్రవరి 03(అక్షరంన్యూస్):** వాహనాల తనిఖీలో భాగంగా పినపాక మండల సరిహద్దు ప్రాతం గోవిందాపురం బంగారు గూడెం గ్రామాల మధ్య శనివారం ఏడూళ్ళ బయ్యారం ఎస్సై టి. వెంకటప్పయ్య వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడప రాదని వాహనదారులు ముఖ్యంగా సీట్ బెల్ట్ , హెల్మెట్ ను ధరించాలని తెలిపారు .

# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో కల్చరల్ అండ్ ఎడ్యు పేస్ట్ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఫిబ్రవరి 3:** రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నందు రాహుల్ కల్చరల్ అండ్ ఎడ్యు పేస్ట్ వేడుకలు ప్రిన్స్ పాల్ వర్మ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి రాహుల్ కల్చరల్ ఎడ్యు పేస్ట్ ఎంతగానో ద్రోహం పడుతుందని ప్రిన్స్ పాల్ వర్మ రాజు అన్నారు. విజ్ఞానం యొక్క విలువలు సహజ వనరుల ప్రాముఖ్యత గిరిజనుల జీవన విధానం సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే గిరిజన నృత్యాలు భిన్నత్వంలో ఏకత్వం వంటి ప్రదర్శనలతో విద్యార్థులు తల్లిదండ్రుల ప్రేక్షకుల ఉపాధ్యాయుల మదిని పులకింపజేశారు. రాహుల్ కల్చరల్ ఎడ్యు పేస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి కృషిచేసిన ప్రిన్స్ పాల్ మరియు ఉపాధ్యాయ బృందానికి రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్ ప్రతిభా దంపతులు అభినందనలు తెలియజేశారు.

## గద్దర్ అవార్డుగా ప్రకటించడం పట్ల కళాకారుల హర్షం...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గద్దర్ అన్న జయంతి సందర్భంగా ఈ ఏడాది నుండి నంది అవార్డులుగా బదులు ప్రజా కవి గద్దర్ అవార్డుగా ప్రకటించడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గమ క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కళాకారులను అభినందించారు గద్దర్ అన్న అవార్డులుగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి అరెంపుల సతీష్, సహాయ కార్యదర్శి కాలంగి లలిత, ఉపాధ్యక్షులు చేకూరి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కొచ్చర్ల గురవయ్య, పుల్లయ్య, కర్ష, బొడ్డు నరేష్, దప్పు శివ, గురవయ్య, అనిల్, వెంకన్న, సతీష్, తదితర కళాకారులు, పలువూరు నాయకులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షిని కలిసిన టిపిసిసి కార్యదర్శి, క్యాంపెయిన్ కమిటీ కో- కన్వీనర్ కట్ల రంగారావు..



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** వైరా: హైదరాబాదులో కేంద్ర మాజీ మంత్రి శ్రీ మంత్రి రేణుక చౌదరి నివాసంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దీపా దాస్ మున్షిని శాలువాలు తో సత్కరించడం జరిగింది. దీపా దాస్ మున్షిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, దారావత రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు అవగాహన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 3:** ప్రభుత్వం అందించే రాయితీలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విద్యుత్తు శాఖ అధికారులు మండలంలోని మంగలిబండతండ గ్రామ పంచాయతీపరిధిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎడిఇ మనోహర్ రెడ్డి, ఖిలాషాపూర్ ఎఇ రవిందర్. లైన్మెన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షిని కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్) తల్లాడ :**హైదరాబాదులో కేంద్ర మాజీ మంత్రి శ్రీ మంత్రి రేణుక చౌదరి నివాసంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య కలిసి పుష్పగుచ్చం అందజేసి, దీపా దాస్ మున్షిని శాలువాలు తో సత్కరించారు.

## బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి



**కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి03(అక్షరం న్యూస్):**గ్రామీణ ప్రాంతాల్లోని బాలల సంరక్షణ ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ శాఖ,సమగ్ర బాలుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కోసం గ్రామాల్లో,మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో కమిటీలను వేసిందన్నారు.ఈ కమిటీ గ్రామాల్లో,మండల స్థాయిలో బాలల పరిరక్షణ కోసం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కమిటీలు గ్రామాల్లో బాలల హక్కుల పై సదస్సులు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో బాల కార్మికులు లేకుండా,బాల్యవివాహాలు జరగకుండా,లైంగిక వేధింపులు లేకుండా భ్రూణ హత్యల నిర్మూలన కోసం ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థాయి అధికారులు ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి ప్రత్యేక చొరవతో స్నేహిత కార్యక్రమాన్ని వివిధ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో బాలికల యొక్క పరిరక్షణకు దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య ఎవరి దృష్టికి వచ్చిన కమిటీ దృష్టి గాని పోలీసుల దృష్టి గాని,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దూలం మంజుల,ఎంపీడీవో పద్మావతి,సిడిపిఓ భాగ్యలక్ష్మి,ఎస్సై ఆరోగ్యం,బాలల పరిరక్షణ అధికారి రమేష్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్వైజర్ దూడం కుమారస్వామి,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, స్వరూప,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మండల సమైక్య అధ్యక్షురాలు రజిత,సీసీ పర్శరాములు,విద్యాశాఖ సిబ్బంది,పూజారులు,పాస్టర్లు, అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులు నా కుటుంబ సభ్యులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరిస్తానని హామీ..

ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాటు 10 ఏండ్ల పాటు ఇబ్బంది పడినారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** హైదరాబాద్ :మినిస్టర్స్ క్వార్టర్స్ లో రెవెన్యూ మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ & వర్క్ inspectors assosiation ముద్రించిన డైరీ & క్యాలండర్ ను శనివారం రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు .ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ ఉద్యోగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం భాధ్యత నాది అని అన్నారు. గత ప్రభుత్వం హౌసింగ్ ను ,ఉద్యోగులను ఛిద్రం చేసి ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేసింది,మా ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యులు మాదిరిగా కాపాడు కుంటాను మీరు ఆందోళన చెంద వద్దు అని అంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మేలు జరగాలని ఆకాంక్షించారు.ఇంకా ఈ సమావేశం లో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య,సంఘం అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గుల వెంకట రామిరెడ్డి, కార్య దర్శి రఘువీర్ ప్రసాద్ గుప్తా,జనరల్ మేనేజర్లు చైతన్య, balaram , JRS కుమార్,ఆంజనేయులు,జగన్, అథార్,భాస్కర్ రెడ్డి, దుర్గా ప్రసాద్,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి అందజేత...

**బచ్చన్నపేట/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్:** బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దామెర లక్ష్మయ్య గతంలో అనారోగ్య కారణాలతో మరణించారు. తండ్రి జ్ఞాపకార్థంగా ముగ్గురు కూతుళ్లు కలిసి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కేశవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కేశవరావు మాట్లాడుతూ... రూ. 12 వేల విలువ గల పరీక్ష ప్యాడ్స్, పెన్నులు తదితర విద్యా సామాగ్రిని తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి, ఉండాలని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని, జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. సత్తిరెడ్డి, దాతలు స్వప్న - సుధాకర్, కల్పన-వెంకటేష్, మాధవి-అనిల్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లపాటు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు...

- సన్మాన సభలో పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను...

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్):** ఐదేళ్లపాటు గ్రామస్తులకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పెద్ద మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి బోడ రాము అధ్యక్షతన నిర్వహించారు. నేటితో పదవీకాలం ముగియటంతో గ్రామ ప్రజలు, ఉద్యోగులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు పాలకవర్గాన్ని సత్కరించారు. అనంతరం సర్పంచ్ పరికపల్లి శ్రీను మాట్లాడుతూ ఈ గ్రామానికి సేవ చేసుకునే భాగ్యాన్ని ఈ గ్రామ ప్రజలు అందించారని ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధిలో భాగంగా దాదాపు కొటిన్నర రూపాయలు సిసి రోడ్లు వేశామన్నారు, సీతారామ కళ్యాణ మండపం, వైకుంఠధామం, ప్రజా దవాఖాన, వాటర్ ట్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్ ఫ్లవర్ గార్డెన్, పంచాయతీ ఆఫీస్ భవనం, కంపోస్ట్ షెడ్ అన్ని రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచామని తెలిపారు. సహకరించినటువంటి వార్డ్ సభ్యులకు, ఉప సర్పంచ్ కి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా



పలువురు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు పెద్ద మునగాల సర్పంచిగా పరికిపల్లి శ్రీనునీ ఎన్నుకోవడం ఈ గ్రామ ప్రజల అదృష్టమని, చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి పనులు ఈ గ్రామానికి చేశారని గ్రామంలో ఎవరికి కష్టం వచ్చిన నేనున్నాను అని వారికి సహాయం చేసేవారని ఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని కొనియాడారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాము, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామ దీపికలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ






- ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కుమార్
- దివ్యాంగులకు చేయూతనిస్తున్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ( డిఎన్ ఎఫ్ ) సేవలు అభిందనీయం.. కలెక్టర్ వీపీ గౌతమ్ కుమార్

**ఖమ్మం :** కృషిభవన్ రోడ్లోని డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ (డి.ఎన్. ఎఫ్ ) సంస్థ కార్యాలయం గణేష్ బోనాల నిలయం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ గౌతమ్ కుమార్ 25 మంది దివ్యాంగులకు 3 లక్షల రూపాయలు విలువచేసే వీల్ చైర్స్ లను మరియు ఎస్.బి.ఐ.టీ లో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కి 50 వేల రూపాయలు విలువచేసే ఒక లాప్టాప్ ను అందించారు . దివ్యాంగులకు , పేద విద్యార్థుల కు మరియు నిరుపేద మహిళల కు ఎన్నారై ఫౌండేషన్ వారు వివిధ రకాల సేవల తో వారి జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమని ఖమ్మం జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు . శనివారం ఉదయం ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు . ప్రభుత్వం తరపున దివ్యాంగులకు అనేక సేవలను సహాయ కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల దివ్యాంగుల జీవితాలకు లబ్ధి చేకూరుతుందని ఫౌండేషన్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ అభినందించారు . ఎన్నారై ఫౌండేషన్ ప్రారంభించిన నాటి నుంచి జిల్లా వాసులైన అనేకమంది ఎన్నారైలు తమ వంతు సాయం అందించడం వల్ల ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం సాధ్యం అవుతుందని ఇలా మాతృభూమి రుణం తీర్చుకునే అవకాశం తమకు దొరుకుతుందని ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యన బాబురావు అన్నారు . జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ సూచన మేరకు ఎన్నో సేవా కార్యక్రమం చేయడానికి మాకు అవకాశం దొరికిందని ఇంకా సుమారుగా వందమంది దివ్యాంగులకు వీల్ చైర్లు అందించడానికి సిద్ధం చేశామని ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ , ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పరేటర్ మిక్కిలినేని మంజుల , మిక్కిలినేని నరేంద్ర చౌదరి , కోశాధికారి పసుమర్తి రంగారావు , కొంగర పురుషోత్తమరావు , కురివెళ్ల ప్రవీణ్ , అన్నం శ్రీనివాసరావు , వాసిరెడ్డి శ్రీనివాస్ , కళ్యాణపు సాంబశివరావు , అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి , పద్మిని , వాసిరెడ్డి అర్జునరావు , ముదాలగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .



## లైన్స్ క్లబ్ ఆఫ్ ఉచిత వైద్య శిబిరం



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో ఎలైట్ ఆధ్వర్యంలో కరీంనగర్ దీప్తి స్కిన్ హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ దీప్తి ప్రసాద్ డాక్టర్ రాజశేఖర్ సహకారంతో హనుమంతుని పేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంలో డాక్టర్ సిహెచ్ దీప్తి ప్రసాద్ స్కిన్ స్పెషలిస్ట్, విద్యార్థులందరికీ ఇతరులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. ఇదే శిబిరంలో డాక్టర్ రాజశేఖర్ పిల్లల స్పెషలిస్ట్ పిల్లలందరికీ ఉచితంగా పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. ఇంటి శిబిరంలో 150 మందికి ఉచితంగా పరీక్షలు మందులు ఇవ్వడం జరిగింది. ఇట్టి శిబిరంలో డాక్టర్ దీప్తి ప్రసాద్ విద్యార్థులందరికీ చర్మవ్యాధుల మీద మంచి అవగాహన కల్పించడం తో పాటు వాటికి అవసరమైన నివారణ చర్యలు కూడా వివరించడం జరిగింది. డాక్టర్ రాజశేఖర్ విద్యార్థులందరికీ పోషక విలువలపై మంచి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ సి అశోక్ కుమార్ గారు, జెడ్ సి రావు ప్రెసిడెంట్ బిక్షపతి మాట్లాడుతూ మా క్లబ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వైద్య శిబిరంలో విద్యార్థులందరికీ ఉచిత పరీక్షలతో పాటు మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర వహించిన దీప్తి స్కిన్ హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ దీప్తి ప్రసాద్ డాక్టర్ రాజశేఖర్ వారి బృందానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి అశోక్ కుమార్, జెడ్ సి వేల్పురి సంపత్ రావు, ప్రెసిడెంట్ బిక్షపతి , ట్రెజరర్ అతిఫ్ , కంకటి శ్రీనివాస్ ,మెడగొని శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథం ,చంద్రకళ ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## మేము పాలకులం కాదు..ప్రజా సేవకులం...

- **సమస్యల పరిష్కారం కోసం త్వరలో ప్రజా వేదిక...**
- **మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్...**



మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:–గత బిఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనకు ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని,ప్రజల ఆకాంక్ష మేరకు తాము పాలకులుగా వ్యవహరించకుండా ప్రజలకు సేవకులుగా పనిచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.శనివారం నాడు ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని,త్వరలో మరో రెండు పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు.ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించామని,అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈనెల 6న ఇనుగుర్తి మండలం కోమటిపల్లి,చిన్ననాగారం గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహిస్తామని చెప్పారు.గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.ఎన్నికలకు ముందు ప్రచార కార్యక్రమానికి వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తన మొక్కు తీర్చుకున్నారు.అర్చకులు శ్రీనివాసచార్యులు ఆలయ మర్యాదల ప్రకారం ఎమ్మెల్యే కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్రెడ్డి,పీసీసీ సభ్యుడు దసురు నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల మల్లేశం,మాజీ సర్పంచులు బాలునాయక్, నీలం యాకయ్య తదితరులు పాల్గొన్నారు....

## సేవా నిరతి చాటుకోవడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 3 :

సమాజంలోని అవసరార్తులకు అవసర సమయములో ఆదుకోవడంలో లభించే సంతృప్తి వెలకట్ట లేమని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ ఖిలాశాపూర్, జనగామ ఆబాద్ సంయుక్తంగా శనివారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్ క్లబ్ కు చెందిన పూర్వ అద్యక్షుడు పబ్బా చంద్రశేఖర్ సౌజన్యంతో 125 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్ లు వితరణ చేశారు. ఖిలాశాపూర్ అద్యక్షుడు డా. కుమార్ అధ్యక్షత వహించగా ప్రధానోపాధ్యాయుడు భగవాన్ రెడ్డి స్వాగతం తెలిపారు. పాఠశాల కోసం లయన్స్ క్లబ్ లు చేస్తున్నా కృషిని ఆయన అభినందించారు. ఆబాద్ క్లబ్ అద్యక్షుడు శ్రీభాష్యం రఘు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన ఖిలాషాపూర్ గ్రామానికి సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గ్రామస్థుల సేవకోసం ఇప్పటికే ఒక బాడి ఫ్రీజర్, సిమెంట్ బెంచీలు వితరణ చేసినట్లు తెలిపారు. దాత పబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ అవసారార్తులను ఆదుకోవడంలో లయన్స్ సంస్థ చేస్తున్న పని తీరు చూసి నా లాంటి వారు స్పందించడం సహజమని ఈ రకంగా సేవ చేసే అవకాశం కల్పించిన క్లబ్ బాధ్యులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ క్రిష్ణ జీవన్ బజాజ్, కార్యదర్శి సురిగల భిక్షపతి, సురేశ్ కుమార్, డా. రమేశ్, కోషాధికారులు నాసగోని పరశురాములు, వడిషర్ల ప్రవీణ్ ఉపాధ్యాయ ప్రతినిధి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘనంగా వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం

**వేములవాడ మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు ఘనంగా నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం శిక్షణా కార్యక్రమం.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 03 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని మహాత్మా జ్యోతిభాపూలే బాలికల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 600 మందికి పైగా విద్యార్థినిలు పాల్గొన్నారు లిఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావులి విద్యార్థులకు సమయాన్ని జీవితం లో సరి అయిన పద్ధతి లో వినియోగించుకోకుంటే ఎదురయ్యే సమస్యల గురించి వివరిస్తూ తమకు ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించి ఉన్నత శిఖరాలకు చేరే విధానాన్ని వివరించారు. లిఇంపాక్ట్ డైరెక్టర్ సయ్యం సాయిబాబులి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క విలువ అర్థం చేసుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవించి వారు నేర్పే పాఠాలు నేర్చుకోవాలన్నారు లిఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతిలి విద్యార్థులు ఉన్నతమైన విజయాలు సాధించినప్పుడు కలిగే ఆనందాన్ని వివరిస్తూ చదువు యొక్క గొప్పతనాన్ని, విద్య వల్ల సమాజం లో పెరిగే గౌరవం గురించి వివరించారు. విద్యార్థులు ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే తమ జీవిత మలుపులు గా మారుతాయి అని అన్నారు. లిఇంపాక్ట్ ట్రైనర్ మదన్ మోహన్ చారిలి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ లక్ష్య సాధనకు ప్రయత్నం చేయాలనన్నారు కార్యక్రమం అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము జీవితం లో ఇప్పటివరకు నేర్చుకోనటువంటి ఎన్నో కొత్త కొత్త విషయాలు నేర్చుకున్నామన్నారు. ఇక నుండి మాకు ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని గొప్ప గొప్ప విజయాలు సాధిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఇంపాక్ట్ సభ్యులనుండి ఆటోగ్రాఫ్ లు తీసుకొన్నారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల మేడం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లివెంకట్రావులి ని, ఇంపాక్ట్ డైరెక్టర్ లికుతాడి తిరుపతిలి ని, ఇంపాక్ట్ డైరెక్టర్ లిసాయిబాబులి ని ఘనంగా సన్మానించి సత్కరించారు.

## మిత్రుడికి రూ.28 వేల ఆర్థిక సాయం అందజేత...



మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:–కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కాలనీకి చెందిన కొంగరి శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.వైద్య ఖర్చులకు చేతిలో డబ్బులు లేకపోవడంతో కేసముద్రం స్టేషన్ జడ్పీహెచ్ఎస్ 1993- 94 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు స్పందించారు.ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం బాల్య మిత్రుడికి ?28 వేల రుపాయలను శనివారం నాడు మిత్రుడు శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల తీగల రవి,రామడుగు ధర్మచారి,కముటం స్వామి, ఎస్కే అఫ్జల్,కరుణాకర్,కట్కూరి శ్రీనివాస్,గోపి, రంగనాథ్,జగదీష్,లింగమూర్తి,నీరజ,ప్రభురాణి పాల్గొన్నారు....

## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు..

ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో 6 సంవత్సరాల మైనర్ బాలిక పట్ల సుమారు 70 సంవత్సరాల వయసు గల చెరుకూరి లాలయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడు అని బాలిక తండ్రి వైరా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు వైరా పోలీసులు గొల్లెనపాడు గ్రామానికి చెందిన చెరుకూరి లాలయ్య పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

## ఏకెవిఆర్ కళశాలలో ఉత్సహంగా వీడ్కోలు వేడుకలు




హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ములుకనూరులోని అలిగిరెడ్డి కాశీ విశ్వనాథరెడ్డి కళాశాలలో వీడ్కోలు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.కళశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఆటపాటల నడుమ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ములుకనూరు సహకర సంఘం జనరల్ మేనేజర్ మార్పాటి రాం రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులతో కళశాల పేరు నిలబెట్టాలన్నారు. గ్రామీణా ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిస్తున్న ఏకెవిఆర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. పిన్సిపాల్ బి. శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షలలో అందరూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా డాక్టర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్....!







రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి – 03 (అక్షరం న్యూస్):

జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని మహిళా డాక్టర్ను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మధు మహేష్ మాట్లాడుతూ ఎందరికో ప్రాణదానం చేస్తున్న డాక్టర్లు. వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషులను బతికించే ఒక మహాశక్తిగా సేవ చేస్తున్న వైద్యులకు అభినందనలని అన్నారు.

ట్రస్టు సభ్యుడు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వైద్య రంగంలో మహిళలు సాధించిన విజయాలు, ఆరోగ్య సంరక్షణలో మహిళా వైద్యులు పోషిస్తున్న విలువైన పాత్రను గుర్తించడంలో గొప్ప ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నిక్షిప్త మాట్లాడుతూ జాతీయ మహిళా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్ ను సన్మానించడం ఎంతో గొప్ప విషయమని ట్రస్ట్ సభ్యులు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహమ్మద్ రఫీక్, పొలాస రాజేందర్, సగు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ మారెళ్ళ మమతను సన్మానించిన ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ఉప సర్పంచ్ భాగ్యమ్మ దంపతులు...



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత పదవి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నారుగూడెం ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, శ్రీనివాసరావు దంపతులు, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ నరసింహారావు దంపతులు ఆమెను శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కి సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:**

ఎల్లా రెడ్డి ఎస్ ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బొజ్జ మహే ష్ ను ఎల్లారెడ్డి డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ముకర్రం అలి శనివారం పోలీస్ స్టేషన్ లో ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తయ్యబ్ మొహ మ్మద్ ముబీన్ కోశాధికారి అశోక్ సలహాదారుడు రహీం యా కూబ్ యూనుస్ సయ్యద్ బాసిథ్ పవన్ సాబీర్ తదితరులు పాల్గొన్నారు